Reg. No. M 4479.

ఆంధ్రపత్రిక

Founder: K. NAGESWARA ROW.

WEEKLY EDITION

vol. 86. | Andhra Patrika Madras, Sunday, 3-9-44. తారణ సం॥ భాద్రపద బ॥ ప్రథమ | No. 52

విడిప్రతిక 2 అణాలు.

ఫ్రాన్సు యుద్ధంలో ఆఖరు అధ్యాయం ముగింపు కావచ్చింది

బెల్జియం, లక్జెంబెర్గ్, జర్మనీల అభిముఖమై మిత్రరాజ్య సేనల ప్రయాణం

టలీ, స్పెయిన్ సరిహద్దుల సమీపంలో మిత్రరాజ్యసేనలు

జనరల్ ఐసెన్ హోవర్

లండన్, సెప్టెంబరు 1: పారిస్ ఉత్తరాన సెయిన్, క్లీల్, క్రూస్ పట్టణాలు పురోగమించే మిత్రబలవశమైనవని సుప్రీం కార్యాలయం ప్రకటిస్తున్నది. రోయెన్ ఉత్తరాన బోలే చేరిక్కడి డియెప్పికి వెళ్లే మార్గంలో సగంమార్గంలో బోలే ఉన్నది. బూలే ఉత్తరానకోర్బీ, విల్లెర్స్, బ్రెటనో, మోరేల్ పట్టణములు మిత్రబలవశమైనవి. బూలే ఈశాన్యాన బ్రెటెనదీ తీరానగల బ్రెస్లె, ఫొరాకోల్స్ జనపదములుకూడా మిత్రబలవశమైనవి.

కాంటీన్ అడవిలో తీవ్రయుద్ధం

కాంటీన్ అడవిలో ఘోరంగా పోరు సాగుతున్నది. శత్రువిరోధం మొండిగా వుంటున్నది. అబ్బెవిల్లి దక్షిణాన మూడు మైళ్లమేరంలో మిత్రరాజ్య పర్యవేక్షణ దళములు గలవు. ఏమియెన్స్‌నుండి అర్రాస్ ద్వారా ఒక మిత్రరాజ్యసేన వెళ్లింది.

బెల్జియం సరిహద్దును మిత్రబలములు దాటినవా?

మిత్రరాజ్యసైన్యములు బెల్జియం సరిహద్దును దాటినవని ఒక వార్త తెలియనిది. [illegible] క్రిప్ కూర్చున మిత్రదళములు వెనుకకు చేరినవి. కాంటీన్ అడవికి 2000 గజముల దూరంలో కొన్ని మిత్రపర్యవేక్షణ దళములున్నవి.

ఉత్తర ఫ్రాన్స్‌లో జర్మన్ల నిరోధం సడలింది

ఉత్తర ఫ్రాన్సులో సుసంఘటితమైన జర్మన్ సైన్యప్రతిరోధ మేమీ వుండడం లేదని సుప్రీంకార్యాలయం ప్రకటిస్తున్నది. బెల్జియం, లక్జెంబర్గ్, జర్మనీల అభిముఖంగా గత 24 గంటలలో 20 మైళ్ల చొప్పున మిత్రదళములు ప్రయాణం సాగించినవి. పోమ్ నదీతీరాన 12 మైళ్ల రంగాన్ని బ్రిటిష్ సేనలు ఏర్పాటు చేయగల్గినవి. ఒక్కడొక ఆగ్రస్థానం నిర్మాణమైనది.

బ్రిటిష్ సేనలు పాటికెకే ప్రవేశించినవి. కెర్క్లలబాంబుల స్థానమైన ఒక గ్రామంలోకి మిత్రదళములు వచ్చినవి. ఏమియన్స్‌నుండి ఈశాన్యానికి 22 మైళ్లు గబగబరావడం రావడం మిత్రదళాలు ఇక్కడకు వచ్చిచేరినవి. ఇప్పుడు మిత్రదళములు ఇన్లండుకుబహుచేరువలోని ఫ్రెంచికోస్తాలో వున్నవి. ఫ్రాన్సుయుద్ధంలో ఆఖరు అధ్యాయం సమాప్తి కానున్నదని రాయిటర్ విలేఖరి వ్యాఖ్యానిస్తున్నాడు.

డీయెప్పే వశమైనది

డీయెప్పే కెనడా దళముల వశమైనది. పోరాటం ఏమీలేకుండానే ఈరేవు మిత్రసైన్యముల అధీనమైనది. ఈ రేవుకు తూర్పున రెండుమైళ్ల దూరంలో బెల్జియమ్ దళములు వెనువెంటనే మీదకు పోతున్నవి.

బెల్జియం సరిహద్దుకు దక్షిణానగల దుర్గరక్షిత జట్టక్ అమెరికన్ సేనల వశమైనది.

అగ్రదళములు బెల్జియం సరిహద్దు దాటినవి

ఆల్జీర్స్, సెప్టెంబరు 1: మిత్రరాజ్య అగ్రదళములు ఇటలీ సరిహద్దులకు రివీరాదాటి మీరుగా వెనువెంటనే ఫ్రాన్సు దాటినవని ఆల్జీర్స్ రేడియో ప్రకటిస్తున్నది.

లియన్స్ దక్షిణాన 55 మైళ్లు అమెరికన్ దళములు పురోగమించిన స్పెయిన్ సరిహద్దు జెపునకు ఫ్రెంచిసేనలు వెట్టుకపోతున్నవి. కెరీ అవల అగ్రదళములున్నవి.

దక్షిణ ఫ్రెంచి కోస్తా అంతా మిత్రబలవశమైనట్లే

నార్బోనే అక్రమణతో దక్షిణ ఫ్రెంచి కోస్తా అంతా ఇంచుమించు మిత్రబలవశమైనట్లేనని రాయిటర్ విశేషిత వ్యాఖ్యానిస్తున్నాడు పడమట, స్పెయిన్ సరిహద్దున ఇది 50 మైళ్లమేరంలో వున్నది. మార్సేల్స్‌నుండి గొడ్డుగా 150 మైళ్ల దూరం.



బ్రిటిష్ విపరీతచర్యకు అమెరికా ప్రతీకారం

'ఫిలిప్పీనీలకు అయిష్టుడయిపోతే బాజపాయి మనకు అయిష్టుడని ప్రకటించండి'

అమెరికా ప్రతినిధులసభలో రిపబ్లికను ప్రతినిధి తీర్మానము

వాషింగ్టన్, ఆగస్టు 31: ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీ ప్రతినిధియైన కాల్విన్ డి. జాన్సన్‌గారు ఈ క్రింది విధంగా ఒకతీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

"వారికి సంపూర్ణ స్వాతంత్ర్యం వాగ్దానం చేయబడితేనే తప్ప భారతీయసైన్యమూ, భారతీయప్రజలూ ఈ యుద్ధంలో ఏబలగంతోనూ కలిసి పనిచేయరని ఫిలిప్పీన్లు (ఇండియాలో అమెరికా అధ్యక్షుని ప్రత్యేక రాయబారి) యాజ్ నెల్టుగారికి పంపిన నివేదికలో స్పష్టంచేసియున్నారు. జపాను మీద తలపెట్టిన అమెరికను యుద్ధతంత్ర నిర్వహణానికి ఇండియా అతి ముఖ్యమయిన రంగమనీ, ఈ జర్మనీతో [illegible] మైన పాత్రధారిగా చేస్తుంది కాబట్టి భారతీయసైన్యంయొక్క, భారతీయ ప్రజలయొక్క సంపూర్ణమైన తోడ్పాటు సంపాదించడం ఇప్పుడు అమెరికాకి ప్రాణపదంగా పరిణమించిందనీ కూడా ఫిలిప్పీన్ తెలిపియున్నారు. మన ప్రాణమిత్రమైన బ్రిటనైనా సహాయం చేయడానికి బర్మాకుండా ఎదురుదండయాత్ర కిదో ఉపక్రమిస్తున్నామని చర్చిలుగారు వెల్టులు క్విబెక్కులో 1943 వేసంగిలో సమావేశమై గంభీర వాగ్దానంచేసి ఆర్నెల్లే సంవత్సరంపైగా దాటిపోయింది. భారతీయ సైన్యాలోని మాంద్యానికి ఫిలిప్పీన్లుచూపిన కారణాలూ, దానిపై జనరల్ స్టిల్వెల్ గారు చేసిన విమర్శనాత్మక లూకూడా ఆయుద్ధరంగంలో మనం చేస్తున్న అలస్యానికి హేతువేమో! స్పష్టంగా తెలుపుతూనే వున్నవి. కూన్ వెల్టుకు ఫిలిప్పీన్సంపిన నివేదికపైన ఆక్షేపు తీసుకొని బ్రిటిషుప్రభుత్వంవారు లండనులో జనరల్ ఐసెన్ హోవరుకు రాజకీయ సలహాదారుగా ఫిలిప్పీన్సున్న అసుపదునికి ఎసరుపెట్టి, ఆ పదవిని ఇక ఆయన సాగించడానికి వీలే లేదనిచెప్పి ఆయనకొక అయిష్టుణ్ణిచేసి జమకట్టుతూ ప్రకటన చేసియున్నారు. ఫిలిప్పీన్ బ్రిటిషు ప్రభుత్వాధికారానికి దత్తంచేయబడినవాడుకాక అమెరికను సామ్రాజ్య దళములోని వాడే అయియున్నాడు.

ఈ అన్నికారణాలవల్లా ఈ సభవారు ఫిలిప్పీన్ సేవాసంపత్తి జనరల్ ఐసెన్ హోవరుకు లేకుండా చేయరాదనీ, ఫిలిప్పీన్సు అమెరికాకు తిరిగి రప్పించరాదనీ, అమెరికను ప్రభుత్వానికి ఆయన నిరాఘాటంగా రాజకీయ సలహా లిచ్చుటకు అనుకూలంగానున్న యూరపు ఖండంలోనే మరియొక ప్రదేశానికి ఆయన కార్యస్థానం మార్చుకోవలెననీ మనస్ఫూర్తిగా అభిప్రాయపడుతున్నారు మన్నీ, అమెరికాలో ఈ రోజుని అమెరికను పత్రికలు ఇండియా సమస్యపట్ల చూపుతున్న సానుభూతి జనరాలను మళ్లించుటకై తమ పలుకుబడినంతా వినియోగిస్తూ, వాటికి తప్పబుద్ధులను పుట్టించుటకు వాటుపడుతున్న బ్రిటిషుప్రభుత్వంవారి ఇండియాప్రతినిధి గిర్జాశంకర బాజపాయి, బ్రిటనురాయబారి సర్ రోనాల్డు కాంబెల్ గార్లు ఫిలిప్పీన్ విషయంలో ప్రజాభిప్రాయాన్ని మార్చుటకు వారికాకా అవిశ్రాంతప్రయత్నాలు మానకోనిపక్షంలో వెంటనే వారిని అమెరికను ప్రభుత్వంవారికి బొత్తిగా అయిష్టులైనవారిగా ప్రకటించవలెనని కూడా ఈ సభవారు గట్టిగా అభిప్రాయపడుతున్నారు."

పీలయిన వెంటనే విచారణ జరుగుతుంది

పౌరకార్యాలు సవ్యంగా సమకూడి అనుకూల మేర్పడిన వెంటనే ఈ తీర్మానాన్ని విశేషాంగవ్యవహార స్థాయి సంఘం వారు యథాశక్తిగా పరిశీలించి, కర్తవ్యం నిర్వహిస్తారని విదేశాంగ వ్యవహారసభవారు ప్రకటించారు.

ఇండియాలోని పదవిలేని ప్రతిబంధకం రాయు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: ఢిల్లీలోని ఫిలిప్పీన్ లండను నుంచి అమెరికాకు వాగ్దానం చేసిన విషయాన్ని గురించి అసోసియేటెడ్ ప్రెస్సు విలేఖరి ప్రశ్నించగా ఇండియాలోని అమెరికను మిషను కార్యదర్శిగా ఉంటున్న జార్జి మెరల్ గారు ఇట్లని సమాధానమిచ్చిరి:

[illegible] పదవికి పెట్టిన రాజీనామా యాజ్ నెల్టు అంతరంగిక ప్రతినిధిగా ఇండియాలో ఆయన ఉంటున్న పదవికే మీ ప్రతిబంధకం కాలేదు."

"గాంధిజీకి క్రీస్తు లక్షణాలనేకం ఉన్నాయి"

బిషపు జెస్టు అభిప్రాయము

వార్ధా, సెప్టెంబరు 1: [illegible] బిషపుగా ఉండి ఈమధ్యనే అమెరికా నుంచి వచ్చిన బి.ఎ. జెస్టుగారు గాంధిజీని మాదిబగ్గాలోని అల్పసంఖ్యాక సమస్యను గురించి చర్చించిరి. భారత సమస్యవిషయమై అమెరికనుల అభిప్రాయం మేమని అడుగగా, భారతదేశ సుగుణులు వారికి తెలియదనియు, కాబట్టి దాని విషయములో కలిపించుకొనరని ఆశించకూడదనిరి. బిషపుగారు తాము వ్రాసిన, "జగత్తు - దాని లీల" అన్న గ్రంథము మీద "గాంధి, భారతప్రపంచ, మాస్టర్ థా, (బర్మా నాయకురాలు) మిత్రుడు" అని వ్రాసి గాంధిజీకి పంపిరట. [illegible] అబద్ధమని గాంధిజీ అనెను. గాంధిజీకి జీసస్‌క్రైస్తు లక్షణము, లనేక మున్న పని బిషపుగారు చెప్పిరి. అహింసావిధానము ఉత్కృష్టమైనదియూ, గాంధిజీ ప్రపంచ శాంతిని ఆశించే వేదాంతులలో ఒకరనీ.

జర్మనీయెడ తూర్పుయూరప్ రాజ్యాల వైఖరి మార్పు

నేడో రేపో ఫిన్లాండ్ తెగతెంపులు చేసుకోవచ్చు

న్యూయార్క్, సెప్టెంబరు 1: రెండు మూడురోజుల్లో జర్మనీతో ఫిన్లండుప్రభుత్వం తెగతెంపులు చేసుకోబోతోందని స్టాక్‌హోం వార్తగా తెలిస్తోంది.

ఫిన్నులకోరిన సంధికి అనుకూలంగానే రష్యాపంపిన సమాధానం మంగళవారం చేరిందని నమ్మదగిన వార్త బయటపడ్డింది. వచ్చేవారంలో సంప్రదింపులు ప్రారంభిస్తామనీ, స్టాక్‌హోంలో చాలమంది ఇదే అభిప్రాయం కలిగియున్నారనీ, ఎల్లెలా ఈ దశ ఆశామాచలం కనిపిస్తున్నాయనీ కూడా తెలిస్తోంది.

నిన్న సత్రిగా రష్యాకు జవాబు ఫిన్లాండు అంగీకారముగ లేదని పడినది గాని అంగీకారముగా లేకపోలేదని యుండవలిసినది.

సెప్టెంబరు 15 దాకా ఫిన్లండుకు గడువు

రష్యాపంపిన సమాధానం ఆలోచించి బదులు చెప్పటానికి సెప్టెంబరు 15 వ తేదీదాకా ఫిన్లండుకు గడువు ఇవ్వబడినదని బల్గేరియన్ పుకారులు వ్యాపించినవి.

ఫిన్నిష్ పార్లమెంటు అత్యవసర సమావేశం

శనివారం సాయంత్రం ఆరుగంటలకు ఫిన్నిష్ పార్లమెంటు అత్యవసర ప్రత్యేక సమావేశం పిలువబడిందని అధికార ప్రకటన చెబుతోంది.

బల్గేరియా యుద్ధ విరామ సంప్రదింపులు

మంత్రివర్గం రాజీనామాతో నిలుపుదల చేశారు

కైరో, సెప్టెంబరు 1: బల్గేరియా మంత్రివర్గం రాజీనామా సవ్యటంవల్ల యుద్ధ విరామసంధి సంప్రదింపులు నిలుపులచేశారని అధికారికంగా ప్రకటితమైంది. బాల్గ్రియనోవ్ కొత్తమంత్రివర్గాన్ని స్థాపించవచ్చు.

బల్గేరియా మంత్రివర్గం రాజీనామా

లండన్, సెప్టెంబరు 1: బల్గేరియా ప్రధాని బాల్గ్రియనోవ్ రాజీనామా నిచ్చాడని జర్మనువార్తాసంఘం ఇవాళ చెప్పింది. మంత్రివర్గంగూడా రాజీనామా ఇచ్చినట్లు సోఫియా రేడియో చెప్పిందనిగూడా జర్మన్ వార్తాసంఘం తెలిపింది.

రాష్ట్రపతి ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 1: జర్మనీవారు రాయరాబాలు జరిపి సంధి చేసుకోవాలని వాంఛించుచున్నది. కాని, దేశరక్షణగా లొంగిపోవాలని మిత్రరాజ్యాలు ఘంటాపథంగా చెప్పాయి. దాన్ని అర్థం పరక చెప్పవలసరంలేదు, అని అధ్యక్షుడు పత్రికాప్రతినిధులతో చెప్పారు.

సేవాగ్రామంలో పాకిస్థాను ప్రతికూలుర పికెటింగు

వార్ధా, సెప్టెంబరు 1: గాంధిజీ బొంబాయికి బయలుదేరే పర్యంతము పికెటింగు జరుపుకూడా ఉంటాయి అని, పాకిస్థాను ప్రతికూలోద్యమపుకార్యదర్శి గారు ప్రకటించిరి. ఈ బలాత్కార పద్ధతులన్నీ వదలి, గాంధిజీతో చర్చించి ఆయన మనసును మార్చుటకు ప్రయత్నించండి అని ప్యారేలాలుగారు సూచించిరి. కాని ఖాన్ గారంతకు ఒప్పుకోలేదు. పాకిస్థాను ప్రతికూలురైన వారందరు వార్ధాకి వచ్చి, రాజాజీ సూచనల ప్రతికూల ప్రదర్శనములో పాల్గొనమని కోరుచున్నారు.

(అ. ప్రె)

ఇంగ్లండుపై జర్మనీ బారుపిరంగి కాల్పులు

విధి విరామంలేకుండా 4 గంటలపర్యంతం జరిగింది

లండన్, సెప్టెంబరు 1: ఇవాళ తెల్లవారు గట్ల 2 గంటలు మొదలుకొని దక్షిణ ఇంగ్లండులోని బ్రిటిషు దండయాత్ర సేనలపైనా స్థావరాలపైనా బారుఫిరంగుల కాల్పుడమైనదని జర్మను వార్తాసంఘం చెప్పింది. రహదారులపైన గూడా గుండు గుప్పించారు. కొత్తసేనలు దిగకుండా చెయ్యటాని కీపని చేశారా లేక కొత్త ఆయుధాలు వుపయోగించటం ప్రారంభించారా అనగా బెర్లిన్ వర్గాలకీమీ బోధపడలేదు. బారుఫిరంగుల ప్రయోగ చరిత్రలో ఇది పెద్ద ప్రదర్శనమని గూడా జర్మను వార్తాసంఘం చెప్పింది.

కొన్ని పట్టణాలకు పెద్దదెబ్బ తగిలింది

జర్మను వాల్లుగంటలసేపు ఇంగ్లండు ఆగ్నేయతీరంపై చాలాచోట్లు సుమారు 100 టుంనవచ్చు-గుప్పించారు. చాలా పట్టణాలకు పెద్దదెబ్బ తగిలింది. డోవర్ నగరాలకైతే పరమ గుట్లుగుప్పి పడినయి కెంటి, గ్రిస్ నెజ్ అగ్రాలకంటి శత్రువులు ఫిరంగులు కాల్చారు. తరువాతి విమానాలు ఫిరంగులు గూడా పనిచేసినయి. బ్రిటిషు సైనికులు గూడా బదులుచెప్పినయి. 5.30 గంటల సేపు గుండ్లు పడ్డాయనే హెచ్చరిక అమలులో వుంది.

గతరాత్రి ఇవాళ శనివారం గూడా ఇంగ్లీషువానలపై ఫిరంగులు పనిచేసినయి. జలసంగులమధ్యలో శత్రువులపై బ్రిటిషు ఫిరంగులు గుండ్లు వేర్చినయి [illegible] మటుకు తెలియలేదు.

పారాషూట్లపై బాంబులు

లండను, సెప్టెంబరు 1: పారాషూట్లకు రికన్ విమానాలు బయలుదేరి పారాషూట్లపై బాంబులు వేసినట్లు జర్మను వార్తాసంఘం చెప్పింది.

గాంధి-జిన్నా సమావేశం

సంస్థానాధీశుల వైఖరి

బొంబాయి, సెప్టెంబరు 1. గాంధి-జిన్నా సమావేశం సందర్భాన జరుగుతున్న రాజకీయ వివాదాల్లోగాని, మత కలహాల్లోగాని పాల్గొనటం సంస్థానప్రభువులు అభిమతంగా దనని తెలుస్తోంది. సదివోర్ సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు ఈమధ్యన వెల్లడించిన అభిప్రాయం సంస్థానాలవారందరి అభిప్రాయంగా యెంచరాదనీ అంటున్నారు. ఈసందర్భంలో కర్తవ్యాంశ నిర్ణయాధికారాన్ని తమకే వుంచుకొని, భావి రాజ్యాంగ సంస్కరణల చారణనిమిత్తం కొన్ని ఉపసంఘాలను నియమించారు.

ఫిలింతీస్తారట

బొంబాయి, సెప్టెంబరు 1. బొంబాయి [illegible] ప్రముఖ్యమైనదేవుడ్డ [illegible] నుంచి ఫిలిం కంపెనీలు యీ సమావేశాన్ని ఫిలింతీయ నిర్దేశయ్యారని యునైటెడ్ ప్రెస్ తెలుపుచున్నది.

ఇది తలపెట్టిన ఒక ప్రాధ్యాన్యత యీమధ్య జిన్నాగారిని సందర్శించారట. కాని యింకా జిన్నాగారు యీ సందర్భంలో ఎట్టి నిర్ణయానికి రాలేదని ఆరాతీయగా తెలిసింది.

బొంబాయిలో గాంధీజీ బస

గాంధీజీ బొంబాయిలో వున్నంత కాలమూ మామూలుగా బిర్లాభవనమందే బసచేస్తారని కూడ తెలుస్తున్నది.

పెసారోలో తీవ్రపోరాటం

లండను, సెప్టెంబర్ 1: దక్షిణ ఇటలీ నుండి ఉత్తర ఇటలీ వేరుచేయుచున్న గోతిక రక్షణశ్రేణి విధ్వంసన కార్యమును మిత్రసేనలు ప్రారంభించినవని. నాలుగు చోట్ల మిత్రసేనకు జర్మనుసేనలకు తీవ్రమగు పోరాటం జరుగుచున్నది. రక్షణ శ్రేణి కడపటగల పెసారాలేవు నగరం లోనికి మిత్రసేనలు ప్రవేశించినను నగరంలో శత్రువుల ప్రతిఘటన అధికంగ వున్నదనియు, ఘోర మగు యుద్ధము జరుగుచున్నదనియు వార్తలు వచ్చినవి. పెసారా నుండి గోతికరక్షణశ్రేణి అంటుకొని పోవు రైలుమార్గంలో సగంభాగం బ్రిటిషుసేనలస్వాధీనముం దున్నది. ఇటలీ కొంతదూరంలో అనగా సముద్రతీరానికి 15 మైళ్లమేరంలోవున్న మాంటికాల్వో ప్రాంతాన కొన్ని కొండప్రాంతాలను మిత్రసేనలు స్వాధీనపరచుకొని జెర్మనులకక్షణ యందున్న శత్రుసేనలతో పోరాడుచున్నవి. ఈ విధంగ గోతికశ్రేణిలోని వెలుపలి రక్షణలు ధ్వంస మొనర్చబడుచున్నవి.

యూరప్ ఖండంలోని ఆక్రమితరాజ్యాల విముక్తి

రష్యాసేనలు త్వరలో ప్రారంభింపగలవు

బుకారెస్టుకు పశ్చిమంగా నాజీసేనల తిరోగమనం

మాస్కో, సెప్టెంబరు 1: ఆగ్నేయ ఐరోపాలో ఆక్రమిత విశాల ప్రజలు సాగించుచున్న స్వాతంత్ర్యోద్యమములకు ప్రత్యక్షముగ తోడ్పడుటకై రష్యాసేనలకు త్వరలో అవకాశం కలుగనున్నది. జెనరలు పెటోవుగారి సేనలు కార్పేతియను కనుమలద్వారా హంగేరి దండయాత్ర ప్రారంభించ సిద్ధముగ నున్నవి. జెనరలు మాసినోవిస్కిగారి సేనలు త్వరితగతి పురోగమనం సాగిస్తున్నవనియు, కొన్ని దినములలోనే ఈ సేనలు యుగోస్లావియా సరిహద్దులు చేరగలవనియు వార్తలు వచ్చుచున్నవి.

రుమేనియా యుద్ధనీతి

రుమేనియాలోనికి ప్రవేశించిన రష్యా సేనలు బుకారెస్టుకు పశ్చిమంగయున్న జర్మను సేనలకు తిరముచున్నవి. రుమేనియాలో ఇప్పటికి రెండువారములు మాత్రమే యుద్ధము జరిగినను జర్మనీ ప్రతిఘటన అంతమొందినట్లు చెప్పవచ్చును. కాని జెనరలు మానికోవిస్కి జెనరలు టోల్బుకినుగారి సేనలు [illegible] నిమగ్నమై యుండుటకై [illegible] ఉత్సాహంతో ఎదురుచూచుచున్నవి. అంతేకాక రుమేనియాలోనికి రష్యనులు ఆయుధసామగ్రిని అధికముగ పంపుచున్నారు.

నేటిదినం రష్యాసేనలు ప్లోసెటినుండి దక్షిణంగానూ, పశ్చిమంగానూ పురోగమనం సాగిస్తూ 60 జనావాసములను స్వాధీనపరచుకొనినవని బుకారెస్టునుండి దక్షిణంగా, తూర్పుగాను డాన్యూబునకిఱడ్డున ముందుకు పోవుచున్న రష్యాసేనలు గూర్గియూ నగరాన్ని స్వాధీనపరచుకొనినవని ప్రకటింపబడినది.

ఇతర రంగాలు

వార్సా ప్రాంతంలో జర్మనులు జరిపిన తియసుదాడులన్నియు నిరుపయోగమైనట్లు ప్రకటింపబడినది.

బాల్టికు రాజ్యాలలోని జర్మనుసేనలు కొన్నివారాలనుండి జరుగుచున్న తీవ్ర యుద్ధం ఫలితంగా డన్నియున్నవని యుద్ధ రంగాలనుండి వచ్చిన వార్తలు తెలుపుచున్నవి.

ఒక జర్మన్ సైన్యాధిపతి పట్టుబడెను

లండన్, సెప్టెంబరు 1: జర్మన్ సైన్యసైన్యాధిపతి జనరల్ ఈడర్ బాక్ పట్టుబడినాడు. మాంట్ గోమరి దళములు అంతలో అంతమూరం వచ్చేస్తున్నవని ఆశ కలదు. అకస్మాత్తుగా మిత్రరాజ్య దళాలు జేరాసు చట్టుపట్టి శత్రుసైన్యాధిపతిని ఖైదీ చేసినవి ఈ జర్మన్ సైన్యసైన్యములు క్షీణించిపోతున్నది.

గ్రీకు రక్షణ శ్రేణి

[illegible] ఫిలిం కంపెనీలు యీ సమావేశాన్ని ఫిలింతీయ నిర్దేశయ్యారని యునైటెడ్ ప్రెస్ తెలుపుచున్నది.

ఇది తలపెట్టిన ఒక ప్రాధ్యాన్యత యీమధ్య జిన్నాగారిని సందర్శించారట. కాని యింకా జిన్నాగారు యీ సందర్భంలో ఎట్టి నిర్ణయానికి రాలేదని ఆరాతీయగా తెలిసింది.

బొంబాయిలో గాంధీజీ బస

గాంధీజీ బొంబాయిలో వున్నంత కాలమూ మామూలుగా బిర్లాభవనమందే బసచేస్తారని కూడ తెలుస్తున్నది.

పెసారోలో తీవ్రపోరాటం

లండను, సెప్టెంబర్ 1: దక్షిణ ఇటలీ నుండి ఉత్తర ఇటలీ వేరుచేయుచున్న గోతిక రక్షణ శ్రేణి విధ్వంసన కార్యమును మిత్రసేనలు ప్రారంభించినవని. నాలుగు చోట్ల మిత్రసేనకు జర్మనుసేనలకు తీవ్రమగు పోరాటం జరుగుచున్నది. రక్షణ శ్రేణి కడపటగల పెసారాలేవు నగరం లోనికి మిత్రసేనలు ప్రవేశించినను నగరంలో శత్రువుల ప్రతిఘటన అధికంగ వున్నదనియు, ఘోర మగు యుద్ధము జరుగుచున్నదనియు వార్తలు వచ్చినవి. పెసారా నుండి గోతికరక్షణశ్రేణి అంటుకొని పోవు రైలుమార్గంలో సగంభాగం బ్రిటిషుసేనలస్వాధీనముం దున్నది. ఇటలీ కొంతదూరంలో అనగా సముద్రతీరానికి 15 మైళ్లమేరంలోవున్న మాంటికాల్వో ప్రాంతాన కొన్ని కొండప్రాంతాలను మిత్రసేనలు స్వాధీనపరచుకొని జెర్మనులకక్షణ యందున్న శత్రుసేనలతో పోరాడుచున్నవి. ఈ విధంగ గోతికశ్రేణిలోని వెలుపలి రక్షణలు ధ్వంస మొనర్చబడుచున్నవి.

ప్రకటన

ఒకతులంకంటె తక్కువప్రమాణంలో శుద్ధమైన అసలు బంగారు నాణెములు దొరకకపోవుటవల్లను, నాణెరాకు ప్రజలలో గొప్ప నిరాశ యేర్పడుటవల్లను, మూకము నాణ్యమవనములలో భేదము కనుగొనుటకు తదనుగుణ్యముగ వివిధరకముల సాధనములు కరవైనందువల్లను బొంబాయిలో చిరకాలమునుండి గొప్పగా పేరొందిన ఇండి, బంగారు వ్యాపారస్తులను మెసర్సు మణిలాల్ చిమన్‌లాల్ అండ్ కంపెనీవారు సంతోషాశ్చర్యముగా తెలియజేయుచుండిన, వారి 'డైమండ్' బ్రాండు బంగారుకడ్డీలు యిప్పుడు ½, ¼ తులం ప్రమాణములలోనూడ దొరకుచున్నవి. గినీ బంగారుకడ్డీలు 1 తులం ఒక గినీ ప్రమాణములలోను, "స్టార్" బ్రాండు ½ గినీ తూకములలోను దొరకును "డైమండ్" బంగారుకడ్డీలు శుద్ధమైనవి గానను, నాణ్యమైనవిగానను వుండుటలో అనియండియాలో ప్రతి మారుమూలగల ప్రజయొక్క అభిమానమును సంపాదించుకొన్నవి.

కొద్దిప్రమాణములగల బంగారుకడ్డీల వ్యవహారములో యీ యోగ్యతను ప్రజలకు మిక్కిలి అనుకూలముగా నుండెనలదని విశ్వసించుచు, వారు తక్కువ ప్రోత్సాహ మొసంగవలసినదని కోరుచున్నాము.

మీకు తెలివరములకు దయచేసి దిగువ అడ్రసుకు వ్రాసి తెలిసికొనవచ్చును.

మణిలాల్ చిమన్‌లాల్ అండ్ కంపెనీ,
188, మరాఠీబజారు, బొంబాయి.

యుద్ధానంతర వ్యాపారం

అమెరికా ప్రభుత్వం ప్రతినిధి బృందము అమెరికాలకు వెళ్లును

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 31: ఇండియా ప్రభుత్వపు వాణిజ్యశాఖ కార్యదర్శి యన్. ఆర్. పిళ్లైగారు 2 నెలలలో లండనుకు ప్రయాణమైపోయెదరనియు అచ్చటనుండి అమెరికా కూడ వెళ్ళెదరనియు తెలియుచున్నది. యుద్ధానంతరం వాణిజ్య వ్యవహారాలు గూర్చి పెద్దరాజ్యములు ఒకటుబడిక గావించుకొనుచుండుటచే ఇందుకు సంబంధించిన పూర్తి వివరములు ఇండియా ప్రభుత్వమువారు తెలిసికొనుటకు ఈ పర్యటనకు ఉద్దేశముతో పిళ్లైగారు ఈ రెండు దేశాలకు పంపబడుచున్నట్లు గ్రహింపబడుచున్నది.

చిందిస్తానుకు పశ్చిమంగ శత్రుసేనలు లేవు

కాందీ, సెప్టెంబరు 1: చిందిస్తానకు పడమటి ఒడ్డునవున్న ప్రాంతమంతయు మిత్రసేనల స్వాధీనముచుండునదనియు, అరకాన్ అనగా బర్మాసరిహద్దుకు మాంగడూ ప్రాంతమందు శత్రువు లేకుండా పోవుటకు ప్రయత్నించుచున్నారనియు అ ప్రె. ప్రత్యేక విశేషిత ఆలోచనా [illegible] ప్రకటించుచున్నారు. [illegible] ప్రాంతాలకు పోవుటకు ప్రయత్నించిన శత్రువు ప్రతిఘటనను అణచివేయబడినవి. బ్రహ్మపుత్రానదీ లోయలో [illegible] ప్రాంతం మిత్రసేనల వశమైనట్లు [illegible] ప్రకటన తెలుపుచున్నది.

యుద్ధానంతర వ్యాపారం

అమెరికా ప్రభుత్వం ప్రతినిధి బృందము అమెరికాలకు వెళ్లును

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 31: ఇండియా ప్రభుత్వపు వాణిజ్యశాఖ కార్యదర్శి యన్. ఆర్. పిళ్లైగారు 2 నెలలలో లండనుకు ప్రయాణమైపోయెదరనియు అచ్చటనుండి అమెరికా కూడ వెళ్ళెదరనియు తెలియుచున్నది. యుద్ధానంతరం వాణిజ్య వ్యవహారాలు గూర్చి పెద్దరాజ్యములు ఒకటుబడిక గావించుకొనుచుండుటచే ఇందుకు సంబంధించిన పూర్తి వివరములు ఇండియా ప్రభుత్వమువారు తెలిసికొనుటకు ఈ పర్యటనకు ఉద్దేశముతో పిళ్లైగారు ఈ రెండు దేశాలకు పంపబడుచున్నట్లు గ్రహింపబడుచున్నది.

బల్గేరియా యుద్ధ విరామ సంప్రదింపులు

మంత్రివర్గం రాజీనామాతో నిలుపుదల చేశారు

కైరో, సెప్టెంబరు 1: బల్గేరియా మంత్రివర్గం రాజీనామా సవ్యటంవల్ల యుద్ధ విరామసంధి సంప్రదింపులు నిలుపులచేశారని అధికారికంగా ప్రకటితమైంది. బాల్గ్రియనోవ్ కొత్తమంత్రివర్గాన్ని స్థాపించవచ్చు.

బల్గేరియా మంత్రివర్గం రాజీనామా

లండన్, సెప్టెంబరు 1: బల్గేరియా ప్రధాని బాల్గ్రియనోవ్ రాజీనామా నిచ్చాడని జర్మనువార్తాసంఘం ఇవాళ చెప్పింది. మంత్రివర్గంగూడా రాజీనామా నిచ్చినట్లు సోఫియా రేడియో చెప్పిందనిగూడా జర్మన్ వార్తాసంఘం తెలిపింది.

రాష్ట్రపతి ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబరు 1: జర్మనీవారు రాయరాబాలు జరిపి సంధి చేసుకోవాలని వాంఛించుచున్నది. కాని, దేశరక్షణగా లొంగిపోవాలని మిత్రరాజ్యాలు ఘంటాపథంగా చెప్పాయి. దాన్ని అర్థం పరక చెప్పవలసరంలేదు, అని అధ్యక్షుడు పత్రికాప్రతినిధులతో చెప్పారు.

విడిప్రతి 2 అణాలు.

అనాత్మవాదం

శ్రీ వసంతరావు వేంకటరావు

మనస్సు నేమి? మనస్సు ద్రవ్యము కాదు; అది ద్రవ్యమునకే శాసింపబడు శరీరమా, కొంతవరకు ద్రవ్యమునే శాసించునట్లున్నది. నక్కని ప్రకృతిదృశ్యమును చిత్రించు చిత్రకారుడు రంగులు చేతపట్టుకొని రేఖ యిచ్ఛానుసారము ప్రవర్తించుచుండుటలేదా? మానవశరీరమునాపైన మొందు మన్నాయా? లేదు; నిచ్ఛాప్రవర్తనములో కనబడు విశేషములు కొన్ని-ప్రయత్నచే నిర్ణయింపబడుచున్నదని విదితమగుచున్నవి. అమాత్రేయుల మనస్సిరంగ ప్రవర్తనములు నిర్గుణముగా గనిపింపబడుచుండు నవి. శరీరము కేవలము ద్రవ్యనిర్మితము అంటే శరీరచలనమునూడ నిర్ణేయముగా కనబడుచున్నది. అది కొంతవరకు సత్యమే. పిచ్చిమనుజుని ఒకరాయిని ఎత్తుచుండి పడవేసినచో ఏనియమానుసారముగా రాయి క్రిందపడునో. ఆ నియమానుసారముగానే మనుజుడును పడును. కాని, తత్త్వజ్ఞుల కేగోచరము రుచించినదికాదు. ద్రవ్యనిర్మితమైన మానవశరీరము సమ్మ-ద్రవ్యమువలె ప్రవర్తించినను మనస్సునకు స్వేచ్ఛగలదని నమ్ముటకే వారు సమ్మతించిరి. అనల్లంఘనీయమైన యంత్రశాస్త్రనియమములతో విపాదపడకుండుటకై వారొక్క భావపథమునలంబించిరి. మనస్సు స్వాతంత్ర్యము గలదు స్వాధీనమైనది, యనుటచేత అది శరీరచలనములచే నిర్ణయింపబడజాలదనిరి. మన స్వాతి, శరీరము వేరొకటి; అనుట ఒకదాని నొకటి ప్రచోదించుట అసంభవమనిరి. అయినచో వాటి నిరంతర అన్యోన్యప్రవృత్తి సమర్థించు టెట్లు?

మనస్సు శరీరము సమానాంతరముగా ప్రవర్తించుచుంటవని ఒకవాదము పురస్కరింపబడినది. సమానాంతరరేఖల నెంత పొడిగించినను యవి కలవవని భావించుచుండెడివారు. అనుట సమానాంతరతలో అన్యోన్యసంపర్క విహీనభావ సూచన గుప్తమైయుండి. కాని, శరీరములోని ప్రతిసంఘట్టనయును మనస్సులో నొక సదృశసంఘట్టనచే అనుసరింపబడుచున్నది. కాని, ఈమానసికశక్తి కేక సంఘట్టనల యనుకరణము వాటికిగల కార్యకారణసంబంధమువలన గాదట. అనగా, 'గ' అను సంఘట్టన 'గ' అను భావమును జనింపచేసినదనికాని, 'చ' అను భావమును 'జ' అను సంఘట్టన వాటిల్లినదనికాని యూహింపరాదు. మానవుల క్షీణింపకుండుటకై దయాస్వయాపూనను దైవమే యీ సమానాంతరప్రవృత్తిని కల్పించెననియు, సామ్యలముగా దాహమనుపంగటను పానపాత్రకై చేయిజాచు క్రియచే అనుగమింపబడుచున్నదే కాని, పానమొనరించుటకు హేతువగుటలేదనియు సిద్ధాంతీకరించిరి. తమ దాహ ధవలవలన మానవుడు భోజనముచేయడు. తత్ఫలితమే కలిగినంతనే స్వతంత్రముగా శరీరాంగము లన్నీ పనిచేయును; మాస్తము భోజన పదార్థమునలంకరించుకొని నోటికందించును. తత్ఫలితమున్న వారణమునకు కార్యకారణ సంబంధములేదు. ఈ విషయ మంగీకరించుటచే మనుజుని మనస్సున్నది. ఒక విశిష్టమైన రంగుగడిగూడులున్నవనుకొందము. రెండవను ఒకేసారి టెక్కుటెక్కు మనుచుండును. ఒకదాని టెక్కులవలన రెండవది టెక్కుచుండును. రెండుగడిగూడులును ఒకేసారి నడవబడినందున పరస్పరాపేక్షతేరమే స్వతంత్రముగా ఒకేసారి రెండును కదలుచేయుచుండును. అవిధమునను, మనమునస్సంకీరములు రెండును ఒకేసారి సృష్టి కర్తచే నియమింపబడినవి. సామాన్యదృష్టికి గోచరించునాటి అన్యోన్యసంబంధము వాటి జన్మ మిస్సడే వాటికి లభ్యమైనది.

ద్రవ్య యొక్క ఆత్మచైతన్యమే మనస్సు

అనుక్షణము ఒకబాహ్య ప్రచోదనని ఆవశ్యకత కలిగించిన ఇట్టివాదము 19 దశాబ్దపు విజ్ఞానుల ఆమోదమును బడయలేదు. యుక్తియుక్త విచారణసిద్ధులైన శాస్త్రవిజ్ఞానులకు దైవాధీనాయమే రుచించినదికాదు. కాని, భిన్నలక్షణములుగల మనస్శరీరముల అంతఃప్రవృత్తిసూయవలె దోచినది. ప్రత్యక్షాలోకనములపై నర్థిల్లుచున్న శాస్త్రవిజ్ఞానమందు మాయకు స్థానంలేదు. అందుచేత నిర్వివాదముగా ద్రవ్యమయమైన శరీరము నలె మనస్సుకూడ ద్రవ్యనిర్మితమని అంగీకరించుటకువారు వెనుదీయలేదు. స్పష్టాస్పష్టమంటి ద్రవ్యము పొందుచున్న అనంతసంయోగ వియోగములలో ఆత్మచైతన్యం లభించిన రూప మొకదానిని అది పొందియుండవచ్చునని ప్రతిపాదింపబడినది. ద్రవ్యం యొక్క ఆత్మచైతన్యమే మనస్సు. అనగా సూక్ష్మదృష్టి సూక్ష్మమైన విరలావిరలమైన ద్రవ్యమే మనస్సు. మెదడువారంగియుండి మెదడులో సంభవించు విషయములను ప్రతిబింబించు జ్యోతిశ్చక్రముగా మనస్సు భావింపబడినది. [సశేషము]

తుమ్రాలు

మొదటి రూపకం ఐతిహ్యం

సంస్కృతి వాఙ్మయంలో నాట్యకళను గురించి సవిస్తరంగా తెలిపే మొదటిగ్రంథం నాట్యశాస్త్రమే. మొదటిరూపకం దేవలోకంలో ప్రదర్శితమయినదనే ఒక ఐతిహ్యాన్ని తెలుపుతుంది. దేవలోకంలో దేవేంద్రుడు యజ్ఞానంతరం విజయమహోత్సవంగా మహేంద్రధ్వజోత్సవం ప్రవర్తిల్లే సమయంలో గంధర్వాప్సరసలు 'అమృతమంథనం' రూపకం ప్రదర్శించారట. ఇతిహాసం అసురసంగ్రామవర్ణనం కావటం చేత ప్రారంభంలోనే మహాకోలాహలంచేసి దానవులు ఆప్రదర్శనానికి విఘ్నాలు కల్పించారట. అప్పుడు మహేంద్రుడు ఆధ్వజాన్ని తీసుకొని అసురులనందరినీ జర్జరీకృత దేహులను చేసినాడట. అప్పటినుంచి జర్జరము—శిథిధ్వజం నాటకారంభంలో పూజనీయమయింది. అప్పటినుంచే నాట్యమండపాన్ని అధిష్ఠానదేవతలు పెంపి దానిని సంరక్షిస్తూ వచ్చారట.

—మల్లంపల్లి సోమశేఖరశర్మ

* * *

విప్లవకారణము

అమితముగ విషమముగ వసూలు చేయు ప్రభుత్వపు పన్నుల విధానము నెంత మరుగుపుచినను ఫలమునందు లోకమున పెల్లడి గాకపోదు. ఇందుచే దరిద్రులై యసంతృప్తి పీడితులను సధిక సంఖ్యాకు లెప్పుడును విప్లవతీరమున నందురు. విశేషము లెప్పటి కప్పుడు తెలిసికొను సాధనములు లేమిచే, వారు సులభముగ దురుపదేశమునకు మ్రొగ్గుదురు. చూచుట కెన్ని కారణము లున్నను విప్లవమునకు బ్రధాన కారణము సౌఖ్యాభావమే. సంఘశాంతిని భంగపరచు విధానమేగో యొకటి ప్రభుత్వమునందు గల దపట కిది యొక నిదర్శనము. తర్కమునకంటె దార్కాణ ముత్తమము,

—థామస్ పెయిన్

విశాఖలు త్రిమహిపాటి బంగాలచలం.

ప్రకులకు: జర్మనీ ఏజన్సీస్ (గవర్నమెంటు తెజంపు) కు వ్రాయుట. ధర. రూ పాయి. అంటే ఆనే పత్రములలు తెలియజేయు విధానాన్ని, పేరుకు అష్టమైన వానికి విధేయ లాంగి, నానాబాధలూపడి చివరికి పీడితులైన సుప్రీంకోర్టు నిర్ణయిస్తూనుండి. ప్రియుడైన రమణరావు ఎంతకూ కాకపోతాడు. ఆమె భర్త రామారావు విలన్‌గా మాత్రంగా సంవిధానానికి పనికి వస్తాడు. ఇది కథగానో, నవలగానో, నాటకంగానో, వ్యాసంగానో, కవిత్వంగానో రచించబడకుండినదికాదు. సినీమా తియ్యటానికి గాను రచించబడింది. మనిషి అందవందాలను అర్థంచేసుకోటానికి ఆనందంపటానికి పోలో ఉపయోగపడుట్టు- X Ray పోలో ఉపయోగపడదు. ఐనా చుంగారి రచనలకు గిరాకీ ఉంది మరి.

'లలితా'తో దుర్గమ్మ మాట్లాడిన విధం నిత్రంగా వుంది. సాహిత్యపరంగా చదువుకోటానికి ఎబ్బెట్టుగా కనబడుతున్నది.

శర్మ

* * *

కామ్రేడ్ వెంగయ్య

శ్రీ యడ్లపట్ల కోటయ్య ప్రకులకు శ్రీ పి. వి. పి.ఎల్ నరసింహారావు (ప్రొప్రయిటరు ది పయోనీర్ ప్రింటర్స్, గాంధీచౌకు, తెనాలి)కి వ్రాయుట. ధర రూ పాయిన్నర.

దేశనాయకులు జెయిళ్లలో నున్నారు. కమ్యూనిస్టులు ప్రజాదరణ కోసం, తమ పలుకుబడికోసం నానా కక్కిలలు చేస్తున్నారు. అని ప్రబోధించేది ఈఅయిదుకాంటాటకం. కామ్రేడ్ సుందరయ్య మాటలు నమ్మి వెంగయ్య కాపురం దొరులుకొని పార్టీలో కలుస్తుంది. పార్టీ నాయకులకు సుందరయ్యకు చాలా చేతోడు వాటోడుగా వుంటుంటారు. కామ్రేడ్ సర్వం మొదలయినవారు పార్టీనాయకుల చిలకపలుకులను అనుసరించటంలో వెంగయ్య ఎవరికీ తీసిపోదు. చివరికి ఆమెను జబ్బు చేస్తుంది. పార్టీ ఆసుపత్రిలో రామయ్య అనే సంపన్న గుమాస్తా ఆదుకుంటాడు. ఆమె జాతీయ శిబిరంలో పనిచేస్తుంది. తన స్వాధీనగేహాన్ని పాడుకుంటుంది. చదీటూకీగా కథ. నాటకీయత్వం నుక్కలోపించిన ప్రబోధం దట్టంచబడిన ఈ చిన్న ప్రచారపరంగా నిలబడుతున్నది.

* * *

గత్తు-జీవము

: శ్రీ వడుగేలాపు వేంకటరావు. మహారావారి కళాశాల, విజయనగరం. ఖరీదు రూ పాయి.

జగత్తు, జీవము, జీవితాంతము, కాలాకాశవిచిత్ర అనే నాలుగు వ్యాసములున్నవి. రెండువ్యాసములు వెనుక భారతి, వారపత్రికలలో అచ్చయినవేవు. వైజ్ఞానిక వ్యాసాలను తేటతెలుగులో వ్రాసినేర్పు వేంకటరావుగారిదొక్కు. ప్రాచ్య-పాశ్చాత్య వ్యక్తీకరులను-క్రమంగా ఏగవాక్యాలకు తెచ్చి ఆవిజ్ఞానం జాతికి తెలిసిచేద్దామనే వేంకటరావుగారి కృషి ప్రశంసనీయము.

జ. రు.

* * *

రష్యా విప్లవం (మార్క్సిస్టు దృక్పథం)

: రచయిత శ్రీ పి. వి. సుబ్బారావు, జాకోబిన్ పబ్లిషర్స్ (తెనాలి) మూల్యం రూపాయి.

ఈ గ్రంథం:— శ్రీ యం. యస్. రాయ్‌గారి 'రష్యా విప్లవానికి' ఇది చక్కని అనుకరణ. పీఠికలో 'రాడికల్' రష్యా విప్లవ దృక్పథాన్ని గోపించుటగాను బాగా పెల్లడిచేశారు స్టాలిన్ తత్వం సమర్థనీయ మనే ఇందలి వాదన - కమ్యూనిస్టు ధోరణిలో కాదు సుమండీ, మరొక దృక్కోణ కీత్యా!

'జ'

* * *

కౌలచండాల దాహిని

కర్త: జగద్గురు కల్యాణానందస్వామి, శ్రీపదనము, నంటూరు. క్రౌనుసైజు 10 పుటలు. వెల ఒక రూపాయి.

ఇది శ్రీ విద్యాస్త్రపరంపరలో తొమ్మిదవ గ్రంథము. ప్రతిస్మృతి సమ్మతములను ఉపనిషత్తులతో తాంత్రిక వామాచారిమార్గములు ఖండించుటకేతన అస్త్రపరంపర ప్రయోగింపబడుచున్నది. ఈ నవమాస్త్రము 'పంచనిషేధనము' శాస్త్రీయములను ఉపపత్తులతో నిర్ణయించుచున్నది. వైదికమతే విశ్వాసులనువారికి గ్రంథము రుచింపగలదు. అస్తు. ఈపరంపరను కేవలము తెలుగులోనే ప్రచురించుటలో ఎక్కువ ఉపయోగము మాకు తోచుటలేదు. భారతదేశమున సార్వజనీనముగ 'సంస్కృతాంధ్ర' హిందీభాషలలోనూ ప్రచురింపబడవలెను. అప్పుడే ఈ 'పరంపర' ఉపయోగకరము కాగలదు. పదిపుటల లఘుగ్రంథమునకు వెల ఒకరూపాయి యనుట విస్మయకరము!

శ్రీ నిర్వికల్పానందస్వామి.

* * *

గ్రంథస్వీకారం

సైనా ఎగ్జిసైస్యము : యాగ్నిన్ పెర్కిన్స్. శ్రీ నిడుమర్తి జిశ్వనీపమూల దత్తు శ్రీ నిడుమర్తి ఉమారాజేశ్వరరావు అనువాదం. ప్రకులకు శ్రీ నిడుమర్తి ఉమారాజేశ్వరరావు నిడుమర్రు P. O. (via) పెంటపాడు పశ్చిమగోదావరి జిల్లాకు వ్రాయాలి. ధర నాలుగు రూపాయలు.

కమ్యూనిస్టు సూత్రాలు : శ్రీ జిడ్ నీంగెల్స్. శ్రీ నిడుమర్తి ఉమారాజేశ్వరరావు అనువాదం. ధర అర్ధరూపాయి.

రష్యా విప్లవం : శ్రీ పి. వి. సుబ్బారావు, ప్రకులకు : జాకోబిన్ పబ్లిషర్స్, తెనాలి.

సోవియట్ స్త్రీలు

: పి. పిచుగీనా. శ్రీ ఎన్. వి. బిస్. ప్రసాదరావుగారి అనువాదం. ధర 8 ఆణాలు. ప్రకులకు, కృష్ణాపోల్లా, సెంట్రల్ ప్రచురణ బోర్డు, జమీ పంటకుర్రులోని స్వతంత్ర ప్రచురణాలయముకు వ్రాయాలి.]

అన్నిదగ్గులు
ఉబ్బసముకు
ఆయాసమునకు
కాత్రిత
దివ్యమైనది
గిరిజా కంపెనీ,
రాజమండ్రి.

కోహినూరు వజ్రం - నెమలిసింహాసనం

కథలు - గాథలు

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

బేబరుచక్రవర్తిమొదలు ఔరంగజేబు చక్రవర్తివరకూ భారతదేశాన్ని ఏకచ్ఛత్రంగా ఏలిన మొగలాయిరాజవంశీయులందరూ గొప్పవీరులు. వీరెంతగొప్పవీరులో అంతగొప్పరసజ్ఞులు. కళాప్రియులు. సౌందర్యోపాసకులు. వారికాలంలో వ్యవసాయపరిశ్రమలు అభివృద్ధిజెంది దేశం సుభిక్షంగా వుండడమేగాక సంగీతసాహిత్యాలు శిల్పకళలు రాజాదరణను పొందినందున అవి ప్రజలవృత్తులలోకి జీవితవిధానములలోకూడా వ్యాపించి దేశాభివృద్ధికి తోడ్పడినవి.

మొగలాయిచక్రవర్తులందరికీ నవరత్నఖచితములైన బంగారునగలన్నా అపూర్వమైన వస్తువాహనములన్నా అమూల్యాంబరాలన్నా చాలా ప్రీతి. అందువల్ల వారు మేలైన జాతిరత్నాలు ఎక్కడెక్కడనుంచో తెప్పించేవారు. ఎన్నెన్ని దేశాలనుంచో బంగారుపనివాళ్లను పాలీలను శిల్పులను పిలిపించి పనిచేయించేవారు. వీరిని చూసి వీరి దర్బారులో నున్న ఉమ్రావులనే గొప్ప ప్రభువులు పెద్దపుద్యోగులుకూడా ఆలాంటి వస్తుజాలమును కొని ఆపక్రమలను వృత్తి కళలను పోషించేవారు. అందువల్లనే ఆకాలంనాటి భారతదేశం భాగ్యభోగ్యాలతో తులతూగుచూ ప్రపంచంలో నలుమూలల నుంచీ వర్తకులను ఆకర్షించింది. ప్రాచ్య పాశ్చాత్యదేశీయుల కన్నుకుట్టినది. మొగలాయి సామ్రాజ్యవైభవము పెరిగి పెరిగి చివరకు విరగడానికి కారణమైనది.

"కోహినూరు"

'కోహినూరు' అనగా "తేజఃపర్వత" మని అర్థము. ఒకమహాపర్వతమంత కాంతిని ప్రసరింపచేయగల దివ్యరత్నమిది. ఈవజ్రముయొక్క వింతచరిత్ర భారతదేశములోని వివిధసామ్రాజ్యముల ఉదయాస్తమయముల చరిత్రకు తార్కాణంగా నున్నది. కోహినూరువజ్రము మన తెలుగుదేశంలో సంటూరుసీమలో పత్తెపల్లి తాలూకాలో కొల్లూరు అనే గ్రామంలో ఒక వజ్రపుగనిలో దొరికింది. దీనినిగురించి ఎన్నో కథలు ప్రచారంలో వున్నవి. అబ్దుల్ అజీజ్ గారు Journal of Indian History అనే చారిత్రకవిమర్శక పత్రికలో వ్రాసినవ్యాసము కలకత్తాలో మోడరన్ రివ్యూలో ప్రకటింపబడింది. దానిని శ్రీముఖి సం॥ భాద్రపదమాసం భారతిలో అనువదించియున్నారు. (చూడు 1938) భారతి సం॥ 10 పుట 868)

పూర్వము భారతదేశము దేశచక్రవర్తులుగా చేసిన మహారాజవంశము వారిచేతనే క్రీ. శ. 1300 ప్రాంతములో ఈకోహినూరువజ్రం వున్నట్లు చరిత్రపుస్తకాలలో కనబడినవి. ఈరాజవంశమువారొకనయ్యి సంవత్సరములకాలము మహమ్మదీయులను ప్రతిఘటించి వింధ్యపర్వతానికి నర్మదానదికి మధ్యభాగాన్ని ఏలినారు. తుదకు అల్లాఉద్దీను 1305 లో ఈరాజ్యాన్ని జయించి అక్కడి ఘనరాజుల నన్నింటిని వశంచేసుకున్నాడు. అప్పటికే కోహినూరు వజ్రంకూడా ఢిల్లీసుల్తాను వశమైంది. 1317 మొదలు 1326 వరకూ ఢిల్లీసుల్తానుగా వున్న షిహాబుద్దీన్ పానిపట్టుదగ్గర జరిగిన యుద్ధములో ఓడించి బేబరు మంగలాయి సామ్రాజ్యస్థాపనకు పూనుకొనగా కోహినూరువజ్రం ఆయన వశమైంది. దానిని బేబరుచక్రవర్తి తన ప్రియపుత్రుడైన హుమాయూను కిచ్చాడు. హుమాయూను బుద్ధిచేసి ప్రాణము మీదికి వచ్చినప్పుడు తన కళ్యాణప్రియమైన అమూల్యవస్తువు కేవలం దానం చేయవలయు అని సంకల్పించి కరికోహపుపుత్రుడని అర్థానంలోనివారు చెప్పి ఈవజ్రాన్ని దానంచెయ్యవలసిందని సలహా యిచ్చినట్లున్నూ బేబరు దాని కంగీకరించక తన ప్రాణమునే ఈశ్వరార్పణముచేస్తూ ప్రార్థించినట్లున్నూ 'అక్బరునామా' అనే గ్రంథంలో నుదాహరింపబడియున్నది. కాబట్టి 1530 నాటికే కోహినూరువజ్రం బేబరుచక్రవర్తివశంలో నున్నట్లు కనబడుతున్నది. బేబరుచక్రవర్తి 1530 లో మరణించగా హుమయూనుచక్రవర్తియైనాడు. గాని అతనికి ప్రజలలోనే చాలా చిక్కులు కలిగినవి. భారతదేశం సింహాసనం నిలుపుకోవడం కష్టమైంది. ఆయనసోదరుడు కొంతరాజ్యమును కాజేసినాడు. ఘూర్జర దేశరాజులతో యుద్ధం తటస్థించి ఇంతలో బీహారురాజ్యపరిపాలకుడైన షేరాచక్రవర్తి అధికారాన్ని ధిక్కరించినందువల్ల అతనితో యుద్ధంచెయ్యవలసివచ్చింది. హుమయూను 1539-1540 సంవత్సరములో రెండుమార్లు షేరాతో యుద్ధంలో ఓడిపోయాడు. ఆసందర్భంలో హుమయూను కొన్నాళ్లు రాజపుత్రస్థానంలో కాలక్షేపం చేశాడు. హుమయూను మార్వారురాజు రాజా మాల్దేవురాజ్య పరిసరములలో నుండగా మాల్దేవుమహారాజు కోహినూరు వజ్రాన్ని ఎలాగైనా సంపాదించదలచి తన యనుచరులలో నొకడికి వర్తకవేషంవేసి ఆ వజ్రాన్ని అమ్మదలసినదని అడిగించాడుగాని హుమాయూను దానిని అమ్మడానికి; అంగీకరించలేదు. ఈసంగతి అబుల్‌ఫజల్ వ్రాసిన చరిత్రలో నున్నది.

తరువాత హుమయూను 1544 లో పారశీకదేశానికి పోయి అక్కడి రాజైన 'షాతహమస్పు' నాశ్రయించి అతని ఆతిథ్యమును సహాయమును పొంది మళ్లీ భారతదేశ సింహాసనం సంపాదించుకోగలిగాడు. అప్పట్లో ఆరాజు తనకుచేసిన సహాయానికి కృతజ్ఞుడై హుమయూను తనవద్దనున్న 250 వజ్రములతోపాటు కోహినూరు వజ్రాన్నికూడా అతనికి 1544 లో కానుకగా సమర్పించాడు. ఈకోహినూరు వజ్రముయొక్క తూనిక అప్పుడు 64 మిస్కాలుండేదట. ఆప్పట్లో దక్షిణహిందూదేశాన్ని పరిపాలిస్తూవున్న అహమదునగరం నవాబు అయిన నిజాంషాగారు పారశీకరాజుగారికి స్నేహితుడైనందువల్ల పారశీహుమయూను ఈ అమూల్య వజ్రంయొక్క ప్రాశస్త్యాన్ని గుర్తించలేక దానిని తన స్నేహితుడైన నిజాం షాకి 1547 లో కానుకగా పంపించాడని ఫెరిష్టా అనేచరిత్రకారుడు వ్రాశాడు. ఇలాగ ఈ కోహినూరు మళ్లీ మనదేశంచేరింది.

కాలంగడిచింది. హుమయూను చక్రవర్తి 1556 లో మరణించగా అతని తరువాత అతనిపుత్రపౌత్రప్రపౌత్రులైన అక్బరు, జహాంగీరు, షాజహాను, ఔరంగజేబు చక్రవర్తులు ఒకరి తరువాత మరొకరు భారతదేశాన్ని అఖండ స్వతంత్రతతో ఏకచ్ఛత్రంగా పరిపాలించారు. షాజహాను పాలనాకాలంలోనే ఔరంగజేబు

[6 వ పేజీ చూడుడు]





మీరు ప్రక్కవారికి తీసికొన్నను మధ్యవారికి తీసికొన్నను జడపాకొని చుట్టుకొన్నను లేక ఊరకనే చుట్టిచుట్టికొన్నను మరెన్నో విధముగా నలంకరించుకొన్నను అందమును విస్తారమగు అవసరము. కేశవర్ధిని సమృద్ధిగా అందమైన కేశములను పెంచును.

పరుల సౌందర్యము దేవుని ప్రసాదము. అయితే పరులు అందమును కృషిచేసి మీరు కేశవర్ధిని వల్ల పొందవచ్చును.

చిన్నతనములోనే కేశముల ఆరోగ్యమునకు, పరుల అందమునకు కేశవర్ధినిలో ఫలితాలు నియమము. కేశవర్ధినీ కలబోతములచే పెంపొందని కేశములులేవు. ఎట్టి పరులనయినను వృద్ధిచేయును. 9

కేశవర్ధిని

అందమైన కేశములనుపెంచి వాటిని గట్టిపర్చు కేశవర్ధిని కొనుడు.

కేశవర్ధిని	డబ్బాలు	0-12 0
కేశవర్ధిని సాంపూ	,,	0-12-0
కేశవర్ధిని క్రీం	యా.	1- 0-0

పోస్టాకింను పోస్టేజి అధికము.
వర్తకులందరివద్దను కొరుటకు లేక

సౌత్ యిండియా కెమికల్స్,

159, తిరువెంకటస్వాము రోడ్డు, ఆర్. యస్. పురము — కోయంబత్తూరు.

గమనిక :— దీనిపోలిన యితర యిమిటేషన్ నూనెలనుకొని మోసపోవద్దు. మీరు కొనుటకుముందు, దానిమీద, "కేశవర్ధిని" మరియు "సౌత్ యిండియా కెమికల్సు" అను పేర్లనుచూచి తీసికొనుడు.

దిగవల్లి వెంకటశివరావుగారి గ్రంథములు

భారతవీరులు		
ప్రతిభాజ్యోతిత్రయము	రూ. 1	8 0
ప్రతిభ ఇండియా చరిత్ర	1	12 0
చారిత్రిక నిఘంటువు	3	8 0
శాస్త్ర పరిభాష (Glossary)	1	12 0
వీరనుల వీరాస్వామయ్యగారి కాశీయాత్ర చరిత్ర	2	8 0
రాష్ట్రీయ ఆరోగ్య శాస్త్ర - పరిహారపద్ధతి నిలయాధ్యాయము	1	0 0
భారతరాష్ట్రగణితములు (Statistics)	0	8 0

దిగవల్లి వేంకటశివరావు,
బి. ఏ., బి. యల్., బెజవాడ

అన్నపూర్ణలను శీఘ్రముగ పోగొట్టును

అమర్ చంద్ శోభావత్, P. T. Madras

స్త్రీల ఆరోగ్యము, ఆనందమునకు

మెహతా కంపెనీవారి సుందరి ఎలిగ్జిర్

SUNDARI ELIXIR

ఋతుదోషములకు దివ్యౌషధము. శ్రేష్ఠమైన ఆయుర్వేద, అలోపతి మందులతో తయారుచేయబడినది. సుప్రసిద్ధ వైద్యులచే వాడబడుచున్నది.

కమిషన్ లంపరివద్ద దొరుకును

K. S. Mehta & Co, Madras

హైదరాబాదు ఏజంట్లు
సెంట్రలు మెడికల్ స్టోర్సు, నిజాంబజారు.

మధుసూదన మెఫిలేస్యం

మేహము, విత్తనాళ, వస్తిప్రదేశము, మూత్రపిండములు, అవయవములను హరించి మధుమేహ వృద్ధి, బలము, ఆకలి పుట్టుని కలిగించును. 2 డబ్బాలు రూ. 20 చొప్పున డబ్బిచ్చు. 1/12. ఇ. పి. రు. 0-9-9. కావలసిన ఉచితము.

టి. కె. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదవనమూలం, పెరియమేట్, (కల్లూరుగుడా)
మదరాసు ప్రాంతం.—7, కీళపుమాపిళ్ళ, లాన్సిలేన్.
పెద్ద బంకీసు ఎదురుగా.

ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA

ARSENO-TYPHOID

Particulars Free From
CALCUTTA CLINICAL RESEARCH
6, CHOWRINGHEE ROAD, CALCUTTA.

తెనాలి రామలింగకవి కవిత్వం 12

ఆ బుషి మార్గదర్శి

శ్రీ చెల్లపిల్ల వెంకట శాస్త్రి, శతావధాని

"యమలతాంకి"

యీరచయిత ప్రాచ్యకవుల సంప్రదాయ యోజనతో ప్రసక్తి కల్పించి యింతమంచి అష్టావధానులూ కవులే వారు. ప్రతీశతావధానంలోనూ శ్రీనివాసునికి సంబంధంపుంటేట్టు చేశారు. విష్ణుధ్యానలందలి దీన్ని సరించి కృతార్థులవుదుమనే అనే తాత్పర్యంతో యీగ్రంథాన్ని యిచ్చు వ్రాసివున్నారు గాని, ఆభాగ్యం బహ్మవధానిగారి కొక్కరికే తెలుసు కవులలో పట్టించి గాని యిరవయోకవు లెవ్వరికీ పట్టనప్పుడు తెలియక మాత్రం యేలా పడుతుంది? యిచ్చెను భగవంతుని పట్టిన పాలు బాగా చెప్పినా యీకవిన్నీ ఆ సమస్యలలో వారికీకూడా కంగారుపడేటం చేసి పారాయణ చేయుచున్నట్టుచేశు. యీరచనకవిత్వం పాలు పాలం వారికీకపాలంగా పుండవలసిన సంస్కృతాంధ్రాలలో నిశిమైనపాహిత్యం కలవారికేకాని కొంతకబడదు. పరువరిత్రలోనుమనుమైనా దీనికన్న చాలా ప్రసాదం లోకంలో యొక్కటి. ఆముక్తమాల్యదనూ దీన్ని పోలిచదగతిలో చేర్చవలసివుంటుంది. పూర్వకాలంలోనే కాదు, యీకాలంలోనే కాదు, నేటికీ కవిత్వం చెప్పవలంటే కవితంగా కవిత్వం చెప్పవలెనే గాస్త అనే భావం చాలామందికి వుండటం కనపడుతుంది. కాళిదాసుకవిత్వంకంటె వైదర్భం మిక్కుటమైన బాగుపడుందనేవారు పలువురు కలరు. మనుచరిత్రకంటె పాండురిత్రను గొప్పదన్నీ కిలో. దీనికి వ్యతిరేకభావం కలవారు విద్వాంసులలో చాలా తక్కువ. విద్వాంసులలో యేకొలదిమందికోతప్ప కవితారసపేత్తిత్వ ముండదు. విద్వత్తే వేరు, రసజ్ఞత వేరు, విజయవిలాసం రచించిన కూరచేయకవిత్వంలో చాలా పోకపలు యితనిని దోజ్జబంతిగా పెట్టుకొన్నట్లు పరికించే వ్యాఖ్యాలకు పొడకడతాయి.

(1) నలి నాసన్నలినాసనాసనపురాణ"
(2) నలువ నుదాలన్...నలువను రాలన్
(3) నీరాందంద నరుగ నరుగ గానరుగా?

(విజయవిలాసంచూ)

శబ్దములమైత్రిత కాను అర్థసందర్భంలో కూడ చేమకూర రామలింగాన్ని అనుకరిస్తాడు.

'మెట్టో యనంగ లింగముగట్టి'

యీవాక్యం రామల అను కమాల్యదలో "పీఠికలేనియ పద్దు మెట్టో యనంగ లింగమును గట్టుపడుగ పెట్టెరి నుడువు"

అనే పద్యాన్ని చూచినాడేమో అనే సందేహాన్ని కల్గిస్తుంది కాని, ఆకాలంలో వైష్ణవమతాలకు వుండే వాదోపవాదాలలో వారు వాడికే కవిమతవిద్వాంసులు వారు ధరించి మతంలో కలియడం, వీరు వాడికే వారికవిద్వాంసులు ధరించి మతంలో కలియడం ఆలాకలియడానికి వీ స్వకోపపోతే బలవంతంగా ఆయాతత్త్వముద్రలు వేసి కలపటమూ వుండటంచేత వైవాక్యం లోనోగ్గి గా వుండటంచేత పుష్పయులనన్నా లోకం వల్లనే ప్రశంసిం వుంటారనకున్నా అనుకోవచ్చు. ఈమలు న్యాయాలూ లోనోక్తలూ వారికిసాగు గావు. కనక యింత మాత్రంచేత గ్రంథవాక్యపాన్ని ఆపాదించడం సమంజసము సమ్మతం కాదు.

పువ్వులు—కపులు

అయిదుమాటకు పరిమళం అని అర్థం. గ్రాంథికంగా చెప్పడంలో చక్కదనం గాని వ్యావహారిక భాషలో మాత్రం.....

కంపు కొడుతూ వుంది

అంటే-కెరుపుపడవ (దుర్వాసన) అనే అర్థమే కాని సువాసన అనే అర్థం రాదు. వాస్తవహారికానికి పున్న బలేయస్త్వాన్ని లోకగమ విపరీతం చేసిన పన్నాము. కనక పిష్టపింపేటేలేదు. నన్నయగారి "మలయజసమ్మిళితం" వగ్గాలతోపాటు దీన్ని గ్రాంథికంగా పరిగ్రహించి యోగపడవలసిందే. నన్నయ్యగారి

అనుష్ఠించు

ప్రయోగం హృదయస్థం పదులుకొని వ్యాఖ్యానిస్తే జనిపిలువవున్న—

"దుర్యోగిన జానిని మంజుళ"

అనే వాక్యం తోడుపడి, కామశాస్త్రులలోవున్న —

"పగలు బాగ జూడని పద్మగంధ"

జారాలో యీగ్రంథకుపోలుంది. అలా మతి పిచ్చలేం. ఆలంకారికంగా విమర్శించేం అప్రాయం అనుకుం ఆయ్యేబాలికి యీ కావ్యాలు ప్రాణాలు నెమ్మదిగ-గ్రాంథికపదన్న వ్యావహారికాలు బలం పుక్కువ అవి అలరిం గమి యు పడుతుంది.

"కమలపరాగ"

ఓహ్! కమ్మదనమంటే పాలిచ్చిన పాలకోడ కోడ పిల్లలే! ఆది అదనయార్థం ఇచ్చాడు కలగలిపి పరువుతో పూలుపున్న పుష్పమకరందాన్ని ఆయిన త్రిప్పపిలిపిస్తూ చేసిన పంచదార —

పుష్పగుచ్ఛాలన్న! రెగుడి

కెంపపైన కమలపోలు అంటాపుట్టుకుండు పన్నాయి కాని అవి యింపుగా కలిగించే పద్దతి కాదు. ఇదేదంగా పున్నయ్యగారి—

"కమలాగుచ్ఛ"

అనే పదం చేపున్న పోయిన్న గారి—

వ్యవసాయము గిట్టుబాటుగాలేదు అనే విషయము నిర్విచారాంశము. పంచే పంటలూనికి పరిపోయి ఉంటా, లేదా అంటే ఆదమర్థము అని చెప్పడానికి అవకాశము లేకుండా ఉంది.

ఏవకారణాలవల్లనయితేనేమి వ్యవసాయము గిట్టుబాటు అయ్యేలట్టుగా పంటలకానికి అంతటికి పరిపోయేటట్టుగా చేయడానికి గవర్నమెంటు సంకల్పించుకొన్నది. వాగ్దు అయిదు మాసాలనుంచీ గవర్నమెంటువారు ఇందుకుగాను తల పట్టిన ప్రయత్నాలను గురించిన వర్తమానాలు పత్రికలలో వస్తూ ఉన్నవి.

ఈ మధ్యకాలంలో శేషయ్యకోట్ల సంస్థానాలు వ్యవసాయాభివృద్ధికి గవర్నమెంటువారు భర్చు చేయడం చేయకూడ్డ నట్టు తెలుస్తూ ఉంది. సంతోషమే.

అగ్రికల్చరల్ కమీషనరు ఇంజినీయర్ గ్రిగరిగారున్నూ అగ్రికల్చరల్ డైరెక్టరు బరన్సుగారున్నూ ఈదేశములో వ్యవసాయాభివృద్ధి మార్గాలు చూపిస్తూ ఒకరిపోర్టు తయారుచేసినారు. మంచిమంచి విత్తనాలను మంచి ఎరువులను వేయవలెననీ సానుకూలంయిన అయి ఇంతకరకూ ఎంతకాలంకూడా ఉన్న భూములను అన్నిటినీ సానులోకి తీసుకొని రావలెననీ వారి రిపోర్టులో చెప్పినారు. ఈ విషయములో అనేక సలహాలు చెప్పినారు. కాని ఇదేవారు రాయలు చెప్పిన ప్రధానాంశము.

నైజాయ్ మంత్రివరములో ఉన్న సర్ జోగేంద్రసింగుగారును సర్ ఫిరోజ్ ఖాన్ నూన్ గారున్నూ వ్యవసాయాభివృద్ధికై మార్గాలను చెప్పకూ ఒకపెద్ద యమోరాండము తయారుచేసినారు. ఎన్నెన్ని విషయములనో ఆలోచించినారు. చర్చించినారు. ప్రస్తుతలోపములు అన్నిటినీ వివరించినారు. ఈ విషయములో వారికి ఉన్న అపారపాండిత్యాన్ని వల్లడించినారు. ఎన్నో సలహాలను ఇచ్చినారు.

మీరుభయులున్నూ గ్రిగరిబరన్సులు ఇచ్చిన సలహాలను ఆమోదించినారు. అంతేకాకుండా వ్యవసాయానికి పెద్దపెట్టుబడి పెట్టవలెను. ఆ పెట్టుబడి గవర్నమెంటే పెట్టవలెనని అన్నారు. ఇదే వీరి మేమోరాండములోని ముఖ్యాంశము.

ఇక నైజాయ్‌గారు, వ్యవసాయశాఖలో ఇంకా ఎక్కువమంది ఉద్యోగస్థులు ఉండవలెనని వ్యవసాయ నిపుణులు వెంటనే తయారు కావలెనని చెప్పినారు.

బొంబాయిలో జరిగిన కో-ఆపరేటివ్ రిజిస్ట్రారుల సమావేశములో ప్రతిరాజధాని లోనూ వ్యవసాయము కో-ఆపరేటివ్‌పద్ధతులలో బాగుగనడుపు అవసరము అని అందరు కావలసిన ప్రయత్నాలను చేయవలెనని అన్నారు.

కీలకంగానూ చెప్పిన విషయాలను లాక్షణికపద్ధతిగా చదివినాను. ఆలోచించినాను. కాని వీరు చెప్పిన ఏపద్ధతులు అవలంబించినా వ్యవసాయము గిట్టుబాటు అయ్యేట్టు కాని పండినపంటలకానికి అంతటికి పరిపోయేటట్టుగా కానీ తోచడంలేదు. అసలు వ్యాధి ఒకచోట ఉంటే చికిత్స మరొకచోట జరగడం అని అనిపిస్తూ ఉంది.

గ్రగరి బరన్సుల పథకముతో బిగరీయుల ప్రాజెక్టుతో ఎరువులు తయారుచేసే ఫ్యాక్టరీలు-వాటిని అమ్మకముచేయడానికి కంపెనీలు తయారు అవుతవి. ఫ్యాక్టరీలు. కంపెనీలు బాగుపడుతవి. కాని సేద్యము జీవనాధారముగా పెట్టుకొన్నవారికి ఎంత వరకు గిట్టుబాటు అవుతుందో దురుపయోగము.

జోగేంద్రసింగు-ఫిరోజ్ ఖాన్ పథకమువల్ల పండలకొద్దీ వేలకొద్దీ యకరాలభూములు ఉన్న భూస్వాములు బాగుపడుతారు. కుంటెలతోటోటు. కొద్దికొద్ది యకరాలు సాగుచేసే రైతులందరూ అణగారిపోతారు. ఒకవేళ బేజానికి సరిపోయే పంటపండిస్తే పండించవచ్చును. ఈనాడు వ్యవసాయమే ప్రధానవృత్తిగా ఉంటూ ఉన్న సంఘము సంఘమంతా తారుమారు అయిపోతవచ్చును.

నైజాయ్‌గారి పథకములో కొత్తకొత్త ఉద్యోగాలు తయారు అవుతవి. కొత్త ఉద్యోగస్థులున్ను వస్తారు. అందువల్ల వచ్చే ప్రయోజనము ఒకరు చెప్పను అగత్యము లేదు.

ఇక కో-ఆపరేటివ్ పద్ధతివల్ల ఇతరకు గ్రామాలలో ఉన్నపాత పోట్లాటలు పోయి కొత్తపోట్లాటలు వస్తవి. అయితే ఒకటి రెండు సంవత్సరాలవరకున్నూ కొత్త ఒక లింత అనే పద్ధతిలో సాగితే సాగవచ్చును. కాని సొసైటీలు-కొత్తరకము పోట్లాటలు తప్పవు.

ఇకను అయితే మార్గాంతరము ఏమిటి?-అనేది ప్రశ్న —

ఇంతవరకూ దేశములోకి సాక్ సభలు ప్రతి సంవత్సరము జోరుగా జరుగుతూవచ్చినవి. ప్రతిసభలలోనూ ఏవేవో తీర్మానాలు చేస్తూ ఉండేవారు. కాని ఎలాయినా వ్యవసాయము గిట్టుబాటు కావడానికి కానీ జేశానికి అంటటికి సరిపోయేటట్టు పండించే మార్గాలను కానీ ఆలోచించినట్టు కనబడదు.

గాంధీమహర్షులు నేద్యము విషయము పద్ధతీసుకొన్న వారు-స్వయంపోషక సిద్ధాంతము ప్రతిపాదించినారు. ఈదేశములో ప్రతిప్రాంతమూ స్వయం పోషకము కావలెనని వారి అభిప్రాయము. సృష్టిలోనే భూమి స్వభావము అట్లాలేకపోయి వస్తువుకిన్నీ వారు ఆవిషయము అంగీకరించరు. కొన్ని భూములలో కొన్ని పయిర్లు నూర్పేమే అవుతవి-మరికొన్ని భూములలో మరికొన్ని పయిర్లు మాత్రమే అవుతవి. మనుష్యులకి అవసరము అయినవస్తువులు అన్నీ ఒకొక్కచోట సానుకూలవు అని ప్రత్యేక జగత్తులోకి వారిని తీసుకొనివచ్చి మాపించినా, వారు ఒప్పుకోరు. ప్రతిప్రాంతమూ స్వయంపోషకము అయ్యేమార్గాలనే ఆలోచించవలె నంటారు.

కృష్ణా గోదావరీ కావేరీనదుల డెల్టా వీరి యాలనుకూడా మార్చివేసి స్వయంపోషక సిద్ధాంతము ప్రకారము సాగుచేయవలెననే అంటారు గాంధీమహర్షులు. ఈనదులపరివాహ ప్రదేశాన్ని గురించి వీరిమతాన్ని గురించి ఆలోచించవలసిన పనిలేదు. గ్రామశాస్త్రీక స్వరూపము మారేదేమీ లేదు. వీరి మతము సుసాధ్యము అయ్యేదేమీ లేదు.

దేశములో ఉన్న పరిశ్రమలన్నీ సేద్యము ఒక్కటే. అగ్రికల్చరు గిట్టుబాటు అయ్యేమార్గము మాత్రము దుర్గమము అయింది.

బ్రిటిషువారిపాలన ఆరంభము అయినప్పుడు-ఇతరప్రాంతాల సంగతి నాకు బాగా తెలియదు కాని, మనతెలుగుదేశము, రేమోదేశము పస్థితిస్థితిగా ఉన్నట్లు బ్రిటిషువారికి కాగ్రుబల్లనే తెలుస్తున్నది. దేశానికి కావలసిన ధాన్యాన్ని కాస్తూకూస్తా ఎక్కువ పండిస్తూ వచ్చినారు. వ్యవసాయము ప్రతివారికీ గిట్టుబాటు అవుతూ ఉండేది. వృత్తులన్నింటిలోనూ పరమోత్తమ వృత్తిగా సేద్యాన్ని జనులు స్వీకరించారు. అయితే బ్రిటిషువారిపాలకులు అప్పటిలో ఆదాయములో ఉన్నభూమి అనుకున్నన్ని మార్చివేసినారు.

ఆర్థికశాస్త్రములో ఆరంభంగా కింపటశతాబ్దము ఆరంభములో భూమి అనుభవము పద్ధతి ఒక్కొక్క ప్రాంతములో ఒక్కొక్కవారికి తరగా ఉండేది. ఆ యాప్రాంతాలలో అనుభవములోనున్న భూమి అనుభవించే పద్ధతిని తమ పక్షపాతులు అనుభవించుట. క్రమేణ అనుభవము పద్ధతులు అనుభవించుట. ఆ కాలపు పద్ధతులు అనుభవించుట. ఆ కాలపు పద్ధతులు అనుభవించుట. ఆ కాలపు

WANTED

WANTED STOCKISTS, AGENTS interested in pushing the sales of excellent quality, Empire made, Rice Mill spare parts; superiority of quality, competitive rates and liberal terms and conditions assured. For samples and particulars please contact with Post Bag No. 1056, Bombay 1.

కావలెను

స్వీటర్లు, సాకులు వగయిరాలకు అల్లికపూలు అమ్ముటకు ఏజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు.
INDUSTRIAL CORPORATION,
Panipat (Punjab).

కావలెను

మా ఎం. ఓ. పి. మరియు హారక్ గుండీలకు యేజంట్లు, కొనదారులు కావలెను. వివరములకు:—
J. SMITH & CO.,
Barai Khali (Dacca) Bengal.

నోటీసు

మా పెద్దతండ్రిగారైన వాకచర్ల సుబ్బయ్య మాకు భాగం యివ్వకూడదని తగాదా పెట్టుచున్నాడు. మా పెద్దతండ్రి యింతకుముందుగానీ యీకగానీ విక్రయించి విక్రయాలుగాని ఆయకములుగానీ ఫలితములుగానీ చూపుడు ఆయకములుగానీ మావు త్తరవులేనిది చెల్లబడవు.

వాకచర్ల సుబ్బరాయులు,
రైల్వే కోడూరు, కడపజిల్లా.

కావలెను

ఇందుమూలముగా తెలియజేయున దేమనగా, 60-80 బి. హెచ్.పి. క్రూడ్ ఆయిల్ యింజను, క్రొత్తదిగాని సెకండ్ హాండ్ గాని బాగా పనిచేయుచున్నది. రస్టన్, క్రాస్లీ లేక యేయితరమైనా కావలెను. ఒక జనరేటరు (డైనమో) కే. డబ్లిపు 1 08/1.5.1 R.P.M. 1200 Amps 21.5 Volts 50/70 రెస్యులేటరు, స్విచ్చిబోర్డు వగైరాలతో దాదాపు క్రొత్తది మాదద్ద అమ్మకమునకు వున్నది. మరియు ఒక ప్రెమిర్ గ్రైండింగ్ మిల్లు నెం. 2 ఏ నిమిషమునకు 500 రెవెల్యూషనులు కలది అమ్మబడును.

మేనేజరు,
శ్రీ కన్యకాపరమేశ్వరి రైస్ మిల్లు,
మచిలీపట్నం (కృష్ణా డిస్ట్రిక్టు).

ప్రకటన

మద్రాసుసిటీ-టౌన్ ప్లానింగ్ స్కీము ఆర్బిట్రేటరు నియామకపు నోటీసు

1920 సం॥ మద్రాసు టౌన్ ప్లానింగు అక్టు రూల్సులోని 52 వ రూలు ప్రకారము, యిందుకు సంబంధించినవారందరికి, ఆర్బిట్రేటరు నియామకముయొక్క యీనోటీసు యివ్వబడుచున్నది. 12-8-1944 ఎం. ఎస్. నెం. 2256, యెడ్యుకేషన్ అండ్ పబ్లిక్ హెల్త్రుడిపార్టుమెంటు, జి. ఓ. ప్రకారము, ఆర్బిట్రేటరుగా నియమింపబడిన నేను, యిందులో వుదహరించిన యే రియాలకు 1-9-44 నుండి నా పనిని ప్రారంభింతును. ఆఫీసు, మద్రాసుకార్పొరేషన్ రిపన్ బిల్డింగ్సులో 2 వ అంతస్తునందు యేర్పాటుచేయబడినది. ఉత్తరప్రత్యుత్తరము లన్నియు సదరు అడ్రసుకే పంపవలెను. ఈ నోటీసు క్రింద వచ్చు స్కీము యేదనగా, మైలాపూరు సదరన్ సెక్షన్ యేరియా టౌన్ ప్లానింగుస్కీము, మదరాసునిటి.

(సం.) ఏ. కృష్ణయ్య,
(రిటైర్డు డిప్యూటికలెక్టరు.)
ఆర్బిట్రేటరు, టౌన్ ప్లానింగు స్కీములు, మద్రాసునిటి.

మద్రాసు 18-8-44

శ్రీ చెన్నమల్లేశ్వరర్ శ్రీ చెన్నకేశవ పెరుమాళ్ దేవస్థానం

దేవరాజమొదలిపీఠి, పార్కుటౌను, మదరాసు.

రాబోవు నవరాత్రి సందర్భమున 1944 సెప్టెంబరు 24, 25, 26 తేదీలను పై దేవస్థానములో ఒక విద్వత్పరిషత్తు జరుపబడును. ప్రబంధములతో సహా అద్వైత, విశిష్టాద్వైత వేదాంత మతముల ననుసరించి ప్రస్తావత్రయము (గీత, బ్రహ్మసూత్రములు, ఉపనిషత్తులు) న పరీక్షలు జరుపబడును. తగిన పండితులకు ద్రవ్యసూపముగ ఉచితమగు బహుమతు లివ్వబడును. తమ పేరు, వయసు, శాఖ, విలాసము తెలుపుచు, దరఖాస్తుదారులు తమ దరఖాస్తులను పై దేవస్థానపు మానేజరుగారికి ది 15-9-44 న గాని ఆలోపున గాని చేరునటుల పంపవలెను.

గంటల పంచాంగం

తారణ సం॥ భాద్రపద బ॥ ప్రథమ
1944 సం॥ సెప్టెంబరు 3 ఆదివారం
ఆ॥ ప్ర రా 12-35 శత ప 8-32 పూ 6-53
శర్వ శం ప 2-29 మొ. మహాలయ పక్షారంభం.
బ॥ ద్వితీయ సెప్టెంబరు 4 సోమవారం
సో॥ ద్వి రా 10-7 ఉ॥ తె 5-10 శర్వ శం ప 3-45 మొ 5-15 కు.



ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు. దా నొరులకు నవి సేయుటనికి, పరాయణము పరమధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

1944-వ సం॥ సెప్టెంబరు నెల 3-వ తేది ఆదివారము

నూతనాధ్యాయం

ఉన్నట్టుండి ఇటీవల ఏలూరులో ఒక ఘనకార్యం జరిగింది. ఏదోకారణంవల్ల తొమ్మిదేండ్లుగా నటకావతంస స్థానం నరసింహారావుగారు ఏలూరులో నాటక మాడలేదు. శ్రీ నరసింహారావుగారిని నాటకరంగంపైన తిలకించవలెననే అభిలాష చొప్పున ఏలూరు పౌరులు వేయిరూపాయిల కట్టమిచ్చి శ్రీరావుగారిచేత తమ పూరిలో నాటకమాడించారు. తమకు కట్టంగా యిచ్చిన వేయి రూపాయలతో ఒక షీల్డు ను తయారుచేయించి శ్రీ నరసింహారావుగారు దానిని ఆంధ్రనాటక కళాపరిషత్తు వారికి సమర్పించారు. పరిషత్సభలప్పుడు ఏటేటా జరుగు నాటక ప్రదర్శనాలలో ఉత్తమ ప్రదర్శనానికి ఈ షీల్డు బహూకరించబడుతుంది. దీనితో బాటు, పరిషద ధ్యక్షులు ఉయ్యూరు కుమారరాజాగారు ఉత్తమనాటక రచనకు, దీనికీడైన బహుమానాన్ని తా మివ్వదలచినట్టు ప్రకటించారు. ఏలూరు పౌరుల నాటక దిదృక్షాపేక్ష తలవని తలంపుగా ఆంధ్రనాటక కళా చరిత్రలో నూతనాధ్యాయానికి దారి తీసింది. శ్రీస్థానం నరసింహారావుగారు సన్మాన సభలో నుడివినట్టు, 14 సంవత్సరాలనుండి పరిషత్తు చేయదలచుకొన్న కార్యక్రమ మీనాడు ఈ విధంగా కొనసాగటం నాటక కళాభిజ్ఞులందరకూ సంతసప్రద మనటానికి సందేహం లేదు.

ఈ బహుమతుల వినియోగాన్ని గురించి చర్చించి, నిర్ణయాలు చేసేందుకై ఆంధ్ర నాటక కళాపరిషత్కార్యవర్గ సమావేశం ఈ నెల 10 తేది హైనాలిలో జరగబోతున్నది. పరిషత్కార్యవర్గ సభ్యులకు మేము కొన్నిసూచనలు చేస్తున్నాము. ఈ బహుమతుల సేకరణ మొక యెత్తు; వీటిని సక్రమంగా నిర్వహించటం మరొక యెత్తు. ఉత్తమ నాటక ప్రదర్శనానికి మొట్టమొదట ఉత్తమనాట్యశాల అవసరం. ప్రదర్శనంయొక్క విజయం హెచ్చుపాలు ప్రయోగయోగ్యమైన నాటకశాలపైనా, దానికుండవలసిన ఆధునికయంత్రోపకరణాలపైనా ఆధారపడివుంటుంది. ఉత్తమంకాదుగదా, ప్రయోగానుకూలమైన సాధారణ నాట్యశాల మొక్కటికూడా ఆంధ్రదేశంలో కాగడావేసి వెతికినా కనిపించదు. అలాంటప్పుడు కేవలం నటుల వేష భాషలూ, తదితర అభినయాంశాలనుబట్టి మాత్రమే ప్రదర్శనం యొక్క విలువనుగాని, తరతమాలనుగానినిర్ణయించవలసివుంటుంది. ఆధునిక నాటకరంగంలో నటుల హావభావాది అభినయ మెంత ముఖ్యమో, తెరలు, రంగులు, సెట్టింగులు, దీపకాంతులు, తదితరమైన రంగోపకరణాలు అంతప్రధానమైనవి. కాబట్టి, ఉత్తమ ప్రదర్శన మన్నప్పుడు పరిషత్తువారు తమ వుద్దేశమేమో విశదపరిచి, ఆధునికాభిరుచి ననుసరించి సవ్యమైన ప్రదర్శన రీతులనే ప్రోత్సహించటం వాంఛనీయం.

అనేక సంవత్సరాలుగ ఉత్తమ నాటకం తెలుగులో వెలువడలేదన్నది సుప్రసిద్ధం.—ఆదర్శ రంగమందిరం ఏర్పాటు కానంతవరకు ఆదర్శనాటకం రాలేదన్న మాటలో కూడ కొంత సత్యం లేకపోలేదు— నాటకకళా పరిషత్తువారు పదినంవత్సరాల కిందట ఉత్తమనాటక రచనకై తలపెట్టిన ఉద్యమం విఫలమైంది. ఇందుకు కారణమేమో లెస్సగా యోచించి ముందు వెనుకలు పారచూచుకొని, పరిషత్కార్యవర్గం వారీమారు నూతన ప్రయత్నానికి పూనుకొనవలెనని మా సలహా. పరిషత్తువారు వెనుక ప్రకటించిన పోటీకి ప్రసిద్ధులగు రచయిత లెవ్వరుగానీ రచనలంపియుండలేదని ఒక జనశ్రుతి. ఈ వైముఖ్య మెందుచేత ఏర్పడిందో కారణాలు విచారించి, ఈ మారైనా అట్టి ప్రతిబంధకాలేవీ లేకుండా చూచుకోటం వాంఛనీయం. నాటకరచనకు నిబంధనలను ఏర్పాటు చేయకుండా ఆ యా సంవత్సరం రచించబడిన నాటకాలలో, 'నోబెల్ ప్రైజు' పద్ధతి ననుసరించి, ఉత్తమ నాటకరచనకు బహుమతి యివ్వటం ఉచిత మని కొందరి మతం. నిర్నిబంధంగా రచన జరిగేట్టయితే పరిషత్తువారు తలపెట్టినట్టు ఆధునిక భావానుగుణ్యమైన నాటకాలు రాకుండానే పోవచ్చు. అందుచేత, పరిషత్తువారి బహుమతులను నిర్ణయించటానికి ముందు పూర్వానుభవాన్ని అండగా పెట్టుకొని, వివిధాభిప్రాయాలను చక్కగా విచారించి, అనుభవశాలురనూ, ప్రవీణులనూ ఈపనికి నియోగించి, సాధ్యమైనంతవరకీ యుద్యమాన్ని నిరాక్షేపణీయంగానూ, పండితాదరణకు పాత్రమయ్యేట్టుగానూ సాధించుతా రని ఆశిస్తున్నాము.

బ్రిటనులోని సోదరులకు భారతీయక్రైస్తవుల విజ్ఞప్తి

నిప్లూ, ఆగస్టు 31: భారతీయ క్రైస్తవుల తాలూకు అఖిలభారత సంఘంలోని 20 మంది సభ్యులు బ్రిటను అయిర్లాండులలోని మిషనరీసొసైటీల మహాసభతాలూకు భారతీయకమిటీకి పంపిన ఒక విజ్ఞప్తి లేఖలో రంగునిభేదసమస్య సమగ్రంగా చర్చింపబడింది. సంగ్రహంగా ఆ విజ్ఞప్తి ఈరీతి నున్నది:

"బ్రిటిషు భారతజాతుల మధ్య విజృంభించియున్న వైమనస్యాలను నిర్మూలంగా తొలగించడానికి ఏ శాంతిసభలోనన్నా బహు అక్కరకువచ్చే క్రియాశ్రద్ధగల సహాయం బ్రిటను, అధినివేశాలలోని ఉదారబుద్ధిగల క్రైస్తవులందరూ చేయవలసిన ముఖ్యాతి ముఖ్య విషయమొకటున్నది. అది రంగువిభేదమూ, రంగునిషేధమూ.

"ప్రపంచంలోని అనేక దేశాలలో, అందులోనూ మరీ ముఖ్యంగా బ్రిటిషు కామన్వెల్తులో ఆసియావాసులపట్లను, ఆఫ్రికనులపట్లను ఏదో ఒక రూపంలో తరతమభావం చూపుచుండుట మీకు బాగా తెలుసు. ఇటువంటి తరతమభావ ప్రదర్శనం, భారతదేశంలో గ్రేట్ బ్రిటిషు వాస్తవ్యులపట్లను, అధినివేశ వాస్తవ్యుల పట్లను వైమనస్యం బాగా రేగిమూలమూలకూ ప్రాకిపోవుటకు ప్రబలకారణమవుతున్నది."

ఆభరున దేశంలోని రాజకీయ పరిస్థితినీ, క్రిప్సుసూచనల పరిణామాన్నీ, రాజకీయ ఖైదీల సడుపల అవసరాన్నీ పరిశీలించి, ఈ విజ్ఞప్తికర్తలు బ్రిటనారకు ఈ విపరీతపరిస్థితికి ఏదో ఒక నివారణోపాయం చూడమని ఇంగ్లాండులోని తమ సోదరక్రైస్తవులను గట్టిగా కోరిరి.

భారతదేశానికి వాక్స్వాతంత్ర్యము

'వాషింగ్టన్ పోస్టు' లో విపర్యస్త ప్రతివిమర్శలు

వాషింగ్టన్, ఆగస్టు 30: 'భారతదేశానికి వాక్స్వాతంత్ర్యము' అనే విషయం పైన ఎరిక్ అండర్వుడ్డు, ఆ నూపసింగర్ల మధ్య 'వాషింగ్టన్ పోస్టు' లో ఉత్తర ప్రత్యుత్తరాల రూపంగా మొదలైన 2 నెలల క్రిందటి తగాయి దా మళ్లీ నేడు పునరుద్ధరణకు వచ్చింది. అండర్వుడ్డుగారు ఇలా వ్రాశారు: "పట్టి అభిప్రాయ ప్రకటనలకు మాత్రమే ఇండియాలో ఎవరినీ జెయిలుకు పంపలే'దని నేను చేసిన ప్రకటనను డా॥ సింగుగారు ఇప్పటికి రెండుసార్లు ఖండించారు. తన నిరాకరణలకు ఆయన లెక్కాపత్రరూపమయిన ఆధారా లేమీ చూపలేదు" ఆయన వ్యాసంలో హిందుస్థాన్ టైమ్సు, ఫ్రీప్రెస్ జర్నల్, బొంబాయి క్రానికల్, నేషనల్ కాల్ మొదలైన పత్రికలయందు బ్రిటిషుప్రభుత్వాన్ని విమర్శిస్తూ వ్రాసిన వ్రాతలనుంచి ఏరిన కొన్ని భాగాలు పట్టీగా ఇవ్వబడినవి. "ఉదాహరణల కేమి, లెక్కలేకుండా ఎన్నయినా చూపవచ్చు"నని అండర్వుడ్డుగారంటున్నారు.

స్వాతంత్ర్య ప్రదానానికి ఆటంకం

"కనడా, ఆస్ట్రేలియా, న్యూజీలండు, దక్షిణాఫ్రికాలకు నిరభ్యంతరంగా స్వాతంత్ర్య ప్రదానం చేసిన ఇంగ్లండు ఇండియాకు దాని నివ్వడానికి ఎందుకు నిరాకరింప గోరుతున్నది?" అని ఆయన ప్రశ్నించాడు.

అందుకు సమాధానం కూడా ఆయన ఇలా ప్రకటించాడు: "ఇంగ్లాండులో ఉన్న యావత్తు రాజకీయవర్గాలవారూ భారతదేశ స్వాతంత్ర్యాన్ని వీలయినంత త్వరలోనే అభిలషిస్తున్నారు. కాని, విచారకరమయిన సంగతి ఏమిటంటే! తమకు కావలసిందేదో దాని విషయమై అక్కడ వివిధ వర్గాలవారూ పరస్పరము ఏకీభవించి ఒక స్థిరమైన పరిష్కారానికి రాలేకపోతున్నారు. అధికారం ఎవరికి అప్పగించవలెను అనేది పెద్దప్రశ్నగా వున్నది."

పత్రికల వాకట్టు

సింగుగారిలా ప్రశ్నారు: "బాంబే సెంటినల్ పత్రికను బలవంతంగా ప్రకటన మానిపించారు. నిష్పక్షపాతమైన సంపాదకీయ వ్యాఖ్యల కారణంగా నేషనల్ హెరాల్డు పత్రికకూడా ఆపించబడింది. గాంధీగారి అరెస్టుపట్ల తమ అసమ్మతిని చూపినందుకై మరి 200 దినపత్రికలను తాత్కాలికంగా ఆపించివేశారు. ఇంకా పైగా ఏమంటే, పలుకుబడిగల సంపాదకులనుండి అలవిమాలిన పెద్దపెద్ద మొత్తాలను నగదు ధరావత్తులక్రింద కోరి తద్ద్వారా పత్రికలు విధిలేకుండా ప్రకటన మానుకొనేటట్లు చేయడం నేడొక అలవాటుకింద దిగిపోయింది. అర్థలక్షరూపాయలు ధరావత్తు కట్టమని 'ఫ్రీప్రెస్ జర్నల్' వారిని కోరారు. అధినివేశ దేశాలకు బ్రిటను స్వాతంత్ర్యప్రదానం చేసింది, వాస్తవమే. అయితే అందుకు కారణమేమిటోకూడా శాస్త్రచూడండి. అక్కడిప్రజలందరూ బ్రిటిషువారికి అన్నలో తమ్ములో, బావలో బావమరదులో ఏదో ఒక సంబంధ బాంధవ్యంలోని వారేగా? అదీకాకుండా, చర్చిలు చెప్పినట్లుగా 'రాజుగారి కిరీటంలో ఇండియా ఒక మిక్కిలి అమూల్యమైన రత్నం'. ఆరత్నాన్ని బ్రిటను పోగొట్టుకోలేదు. స్వాతంత్ర్యప్రదానానికి భారతీయులలో భారతీయులకు సంపూర్ణ ఐకమత్యమనే ఒక పెద్ద మరతు పెట్టారు. అది సర్వథా అసాధ్యమని వారికి బాగా తెలుసు."

ప్రభుత్వవర్గాల వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగస్టు 31: నేటిరోజున అమెరికానుండివచ్చిన ఒక రాయిటరువార్తలో భారతీయవార్తాపత్రికలు అనుభవిస్తున్న స్వాతంత్ర్యవిశేషాలను గురించి డాక్టరు అనూప్ సింగుగారు చేసిన నిశిత విమర్శలు బహిర్గతమైనవి. వాటిపై ప్రభుత్వవర్గాలు ఇలా వ్యాఖ్యానిస్తున్నవి:

శుద్ధ అబద్ధం

"గాంధీగారిని అరెస్టుచేసినప్పుడు తమ అసమ్మతిని చూపినందుకై 200 వార్తాపత్రికలు వెంటనే ప్రభుత్వంవారిచేత నిర్బంధంగా నిలిపివేయబడినవనుట శుద్ధ అబద్ధం. నిజానికి, అలాచేసినందుకు ఒక్క పత్రికకూడా నిలిపివేయబడలేదు. ఇంకా చెప్పవలసినట్లే 85 పత్రికలు (దేశంలో ఉన్న పత్రికల మొత్తంసంఖ్య దాదాపు 2000 నుంచి 3000 లోపున వుంటుంది.) తమంతకు తాముగానే స్వతంత్రించి, దేశీయ జీవితాన్ని స్తంభింపజేసేటందుకు కాంగ్రెసు ఉద్యమానికి సహాయంచేసే ఉద్దేశ్యంతో కొన్నిరోజులపాటు ప్రకటన మానుకొని కూర్చున్నవి.

పెద్ద ధరావత్తులు

అలవిమాలిన పెద్ద మొత్తాలను నగదు ధరావతులకింద కట్టమని కోరి పత్రికలను నిర్బంధంగా ప్రకటన మాన్పించవచ్చునను కోపడం కూడా శుద్ధ పొరబాటు. 'ఫ్రీప్రెస్ జర్నల్' నుంచి అర్ధ లక్షరూ॥ల ధరావత్తు కోరబడిందని చెప్పిన మాటలున్నవే, అది మరీ శుద్ధపొరబాటు. న్యాయ చట్టం నిర్వచిస్తున్న కొన్నే కొన్ని కారణాలను మాత్రమే ధరావత్తులు కోరడానికి వీలున్నది; అందులోకూడా అన్యాయమేదయినా జరిగినప్పుడు పై న్యాయస్థానాలకు అప్పీలుచేసుకొనేటందుకుగూడా అవకాశమున్నది; ధరావత్తుగా కోరదగిన మొత్తాలలోకూడా గరిష్ఠప్రమాణం మొదటి తడవ రూ. 1000 లున్ను, మొదటి ధరావత్తు న్యాయప్రకారంగా ప్రభుత్వానికి ధారపోసుకొన్న పిమ్మట మళ్లీ రెండోతడవకు తిప్పచేస్తే రూ 10000 న్ను మాత్రమే."

గోదావరి వరదలు

రైతుకూలీ యువకుల అదర్శకృషి

అంతర్వేదిపాలెం, ఆగస్టు 26: రాజోలు తాలూకా వ్యవసాయకూలీ సంఘ ఆగ్గనైజింగు కమిటీ సభ్యుడు యస్. ఆర్. దంతులూరిగారి రిట్లు వ్రాయుచున్నారు:

ఈ సంవత్సరం గోదావరినది వరదలు చాలా విపరీతంగా వచ్చాయి. 1942 లోనే అదివర కెన్నడూ లానంతగా వరదలు వచ్చా యనకుంటే యీ సంవత్సరం మరీ విపరీతంగా వచ్చాయి. ఇంతటి వరదా 24 గంటలలో వచ్చింది. ఇంత హఠాత్తుగా యింతటి వరదలు యెన్నడూ రాలేదని పెద్దలుకూడా ఆశ్చర్య పోతున్నారు. 1942 లోని వరదలకు రాజోలు తాలూకా రామరాజులంకవద్ద గండిపడి 4, 5 గ్రామాల్లో విపరీతంగా నష్టం కలిగింది ఈ సంవత్సరంకూడ వెనుక గండిపడినచోటుకు 2 ఫర్లాంగుల దూరంలో "ఊల" పడింది. డిండి, రామరాజులంక గ్రామాల్లో సుమారు 50 యిండ్లు నీటిలో మునిగిపోయాయి. వారంతా ఏటిగట్టుమీద పందిళ్ల క్రింద వుంటున్నారు.

పైగా "ఊల"ను కట్టించుటకు అధికారులు నిన్ననే పూనుకొన్నారు. కాని, ప్రమాదాన్ని గుర్తింపజేసి కూలీలను వుత్సాహపరిచి పనిచేయించేశక్తి వారికి లేకపోవుటవల్ల పని మందంగా సాగుతోంది; ప్రమాదం తప్పుతుందనే నమ్మకం చాలమందికి లేదు. వెంటనే, యీప్రమాదాన్ని గుర్తించి స్థానికరైతు, కూలీవర్గాల్లు నడుములు బిగించారు; పలుగులు, పారలు, తట్టలు తీసుకొని పని ప్రారంభించారు. ఇలాంటి పనిలో వీరికి ఏమాత్రం అనుభవం లేకపోయినా, నేటికరువుపరిస్థితులలో కొన్నివేల యకరాలపైరు కాపాడవలసిన, కొన్నివందల రైతు, కూలీల యిండ్లు రక్షించవలసిన అవసరాన్ని గుర్తించడం వల్లనే ధైర్యంతో వీరు, పూనుకొన్నారు. వాయకుల త్యాగశీలత, చొరవ ప్రత్యక్షంగా చూచి వెంటనే స్థానిక రైతుకూలీయువకులు పని కుపక్రమించారు. 3 గంటలు యెడతెగకుండా వీరందరూ పనిచేయడంవల్ల ప్రమాదం తప్పింది. ప్రమాదంగా వున్నంతవరకూ గట్టుపొడుగునా 2½ గజాలవెడల్పున గట్టు చేయబడింది. ప్రమాదం యిక రాదనే ధైర్యం అందరకూ కలిగింది. ప్రజానీకం, అధికారులుకూడ యీ ఆదర్శ కృషిని యెంతో మెచ్చుకొన్నారు.

ప్రమాదం తప్పిందిగదాయని నిర్లక్ష్యం చేయక రాత్రంతానినాదాలతో గస్తీతిరిగి పరిస్థితులనుజాగ్రత్తగా గమనిస్తూవచ్చారు.

జనసమ్మర్దం లేదు

దుమ్మగూడెం, ఆగస్టు 27: 1944 వ సంవత్సరము ఆగస్టు 21 సోమవారం ఉదయము ప్రారంభమై అతివేగముగా 22-8-44 వ తేదీ మధ్యాహ్నమునకు 32½ అడుగులు పెరిగి ప్రజలకు చాలా విపరీతనష్టము కలిగించినది. వరదల మూలకముగా పైనుంచి వచ్చిన పసువులు, బ్రతికిన పసువులు, యిండ్లు వగైరా విపరీతముగా కొట్టుకొని వచ్చినవి.

పర్ణశాల, నడికుడి (రేగుపల్లి) మెదగుచేవులలో విపరీతముగా టేకుకర్రలు, అడితీలు కొట్టుకొనిపోయినవి. కొన్ని గ్రామాదులలోని ప్రజలు బయటకుపోవుటకు వీలులేక గోదావరినుండి వచ్చులాంచీలకు యిండ్లపై ఎక్కి నమస్కారములుచేయు ఆ అవస్థలు విని పోలీసుడిపార్టుమెంటు శ్రద్ధచేసి లాంచీలు తెచ్చి ప్రాణములు రక్షించిరి. జనసమ్మర్దము కనిపించదు.

మహేశ్వరదయాళ్ ఉదంతం

కల్పన అని జిన్నా ప్రకటన

బొంబై, సెప్టెంబరు 2: జనాబ్ జిన్నాగారి క్రింది ప్రకటనను గావిస్తున్నారు:—

"తారాసింగ్ గారి ఇంటర్వ్యూ క్రింద పత్రికలలో పడ్డ వార్తను చూడ్డం సంభవించింది. నేను మహేశ్వరదయాళ్ గారి నేమో ప్రతిపాదనలందజేశానని హిందువులు, సిఖ్కులు ఢిల్లీలో సమావేశమై దాన్ని చర్చించారనీ వారంటున్నారు. 1942 లో గాని మరి యింకెప్పుడుగాని మహేశ్వరదయాళ్ గారిని నేను చూడలేదు. నేను యెట్టి ప్రతిపాదనలు చెయ్యలేదు. అందువల్ల రాజామహేశ్వర్ దయాళ్ గారికి నేనేమో ప్రతిపాదనలిచ్చినానన్న మాటవట్టి అభూతకల్పన అని తెలుసుకోవగును.

సింహళ రాజ్యాంగ సంస్కరణ ప్రణాళిక

మంత్రివర్గమువారు ఉపసంహరించుకొనిరి

కొలంబో, సెప్టెంబరు 1: సెక్రటరీ ఆఫ్ స్టేటుకు తాము సమర్పించియుండిన రాజ్యాంగ సంస్కరణ ప్రణాళికను సింహళ మంత్రివర్గమువారు ఉపసంహరించుకొనిరి. మంత్రివర్గము వారి సూచనలను పరిశీలించుటకొక కమిషనును నియమించుచున్నట్లు ప్రకటించుచు జూలై 5 తేదీన బ్రిటిషు ప్రభుత్వము వారొక ప్రకటన గావించియుండిరి. ఏ ప్రాతిపదికపై తాము ఈ రాజ్యాంగ విధానమును తయారుచేయనంగీకరించి, దానినితయారుచేసిరో ఆ ప్రాతిపదికయే బ్రిటిషుప్రభుత్వ ప్రకటనవల్ల సంపూర్ణముగా మారిపోయెనని భావించుటచే సింహళమంత్రులు తమ ప్రణాళిక నుపసంహరించుకొనుచున్నారు. సెక్రటరీ ఆఫ్ స్టేటుకును మంత్రివర్గమువారికిని మధ్య నడిచిన లేఖలవల్ల ఈ విషయము తెలియవచ్చినది. ఈ లేఖలు నేడు ప్రచురింపబడినవి.

జులై ప్రకటన మంత్రుల విమర్శ

మంత్రులు ఈ క్రిందివిధముగా చెప్పుచున్నారు: 'తాము నియమించిన కమిషను మైనారిటీ సంఘములతో సహా నన్నివర్గములవారితోను సమాలోచన జరుపుటకు సంపూర్ణావకాశము వుండవలెనని బ్రిటిషు ప్రభుత్వోద్దేశ్యమని జులై 5 తేది బ్రిటిషు ప్రకటనలో నున్నది.' 1943 సం॥ ప్రకటనకు యిదివిరుద్ధము. మేము తయారుచేయు రాజ్యాంగ విధానము సదరు ప్రకటనలో నిర్ణయింపబడిన మరతులకు లోబడియుండవలెననియు, దరిమిలాను స్టేట్ కౌన్సిలులో ముప్పాతిక వంతు సభ్యులచే నంగీకరింపబడవలెననియు ఆ ప్రకటనతాత్పర్యమైనట్లు మేము భావించియుంటిమి. మంత్రులము సాయిదావిధింపబడిన మరతులకు అనుగుణముగా నున్నదా లేదా అనే విషయమును మాత్రమును కమిషనువారు విచారింపవలెను. వివిధ వర్గములవారితో వారు సమాలోచనలు జరుపరాదు. ఇట్లు సమాలోచనలు జరుపుట సమస్యనంతటిని తిరుగ దోడుటయగును.

సెక్రటరి ఆఫ్ స్టేట్ జవాబు

సెక్రటరీ ఆఫ్ స్టేటు ప్రత్యుత్తరమిట్లున్నది:

ఒక కమిషను, లేక సభద్వారా సమాలోచనలు జరుపుటకు 1941 సం॥ పు ప్రకటనలో యేర్పాటుగావింపబడెను. అదియే స్పష్టంగా నిర్ద్వంద్వంగా 1943 సం॥ పు ప్రకటనలో ఉద్ఘాటింప బడినది. పూర్వ ప్రకటన అర్థమును స్పష్టముచేయు నుద్దేశ్యముతో 1943 సం॥ పు ప్రకటన గావించినంతమాత్రము చేత పూర్వ ప్రకటనను నందలి ప్రధాన అంశమునే ప్రకటనతోసిరాజు చేయుచున్నదని మంత్రులు చెప్పజాలరు. రాజ్యాంగ సంబంధమగు యింత ముఖ్య విషయములలో వివిధ వర్గములవారి అభిప్రాయమును సంపూర్ణముగా తెలిసికొనకుండ నిర్ణయము గావించు నుద్దేశ్యము యెప్పుడును బ్రిటిషు ప్రభుత్వమువారికి లేకుండెను. ఇప్పుడును లేదు. ఈ విషయమును నేను స్పష్టముగా చెప్పవలసి యున్నది. కమిషనువారు మంత్రుల సూచనలపైమాత్రమే సలహా నొసంగవలెనని బ్రిటిషుప్రభుత్వమువారి ఉద్దేశ్యము. అంతకు మించి కమిషను రాజ్యాంగ సంస్కరణల సమస్యను విచారింపవలెనని గాని, పరిశీలింపవలెనని గాని బ్రిటిషు ప్రభుత్వమువారి ఉద్దేశ్యముకాదు. యీ ఉద్దేశ్యము సరిగా నెరవేరవలెనన్న మంత్రుల సూచనలను గూర్చి కమిషను వారు సర్వతోముఖముగా తెలిసికొనవలెను. ఏ సూచనలైనను అసంపూర్తిగానున్నవనిగాని, విశదముగా లేవనిగాని తోచిన యెడల కమిషనువారు మంత్రుల నుండి యింకా సంగతులు తెలిసికొనవలెను. మంత్రుల స్కీము విషయమై ద్వీపమునందలి వివిధవర్గములవారు గావించిన విమర్శల పరిశీలనము గూడ మంత్రుల స్కీములో అంతర్భాగముగా నుండును. తరువాత కమిషను బ్రిటిష్ ప్రభుత్వమువారికి సలహా నొసంగును. ఈ సలహాను, ఇందుకు సంబంధించిన యితర విషయములను విచారించి బ్రిటిష్ప్రభుత్వమువారు నిర్ణయములు గావించెదరు.

ప్రణాళిక ఉపసంహరణ

ప్రాతినిధ్యమునకు సంబంధించిన ముఖ్య విషయములో సింహళ దేశాంగ వ్యవహారముల మంత్రి మంత్రుల ప్రణాళికకు తన అసమ్మతి దెల్పెనని తరువాత వ్రాసిన లేఖలో సెక్రటరీ ఆఫ్ స్టేటు తెలుపుచున్నాడు. మంత్రులు తమరాజ్యాంగసంస్కరణ ప్రణాళికను ఉపసంహరించుకొన్నందుకు ఆయన సంతాపము తెలియచ్చుచు యిట్లు చెప్పుచున్నారు: "ఐనను, బ్రిటిషు ప్రభుత్వమువారు యిటీవల గావించిన ప్రకటనకు అనుగుణముగా ప్రవర్తింపవలసిన యెడల, మంత్రివర్గమువారి రాజ్యాంగ సంస్కరణ ప్రణాళికను కమిషనుకు అందజేయకుండ జాలను. అందు విషయమై వివిధవర్గముల వారితో కమిషను సమాలోచనలు జరుపుకర్తవ్యమును నేను తొలగింపజాలను. ఇప్పుడా ప్రణాళిక మంత్రివర్గమువారి ఆమోదము పొందినది కాదని మాత్రము స్పష్టముచేయు వీలున్నను.

పాకిస్తాన్ ఖండన

స్పెక్టేటర్ లో థాంప్సన్ లేఖ

లండను, సెప్టెంబరు 1: ఆంగ్లపండితుడు ప్రముఖుడైన ఎడ్వర్డు థాంప్సన్ గారు 'భారతీయ ప్రతిష్టంభన' అనే పేరుతో వ్రాసిన ఒకలేఖను నేటి 'స్పెక్టేటర్' పత్రిక ప్రచురించింది. ఆలేఖలో థాంప్సనుగారిలా వ్రాశారు:

"జిన్నాగారి మరతులు చాలా విశదంగా వున్నాయి. గాంధీగారు ఆయనకు పాకిస్థాన్ ఇవ్వాలి. ఒకటి కాదు, రెండు పాకిస్థానులు. పంజాబురాష్ట్రమూ, దాని కౌనుకొని ముస్లిమయముగా ఉన్న ప్రాంతమూ ఒక పాకిస్థాన్. ఆర్థికంగా ముస్లిం జిల్లాలకు అంటిపోయియున్న కొన్ని హిందూప్రాంతాలు మినహా మిగిలిన యావత్తు మెజారిటీ హిందూప్రాంతాలు తీసివేస్తే మిగిలిన బెంగాలు రాష్ట్రం ఇంకొక పాకిస్థాను. ఇది పెద్ద సందిగ్ధమైన విషయం. ఈవిషయంలో ఇదమిత్థంగా నిర్ణయించవలసినవారు ముస్లిములూక్కలే. అటు పంజాబువాడూకాక, ఇటు బెంగాలువాడూకాని జిన్నాగారికి ఈరోరిక కోరడానికి అధికార ముందని ప్రజలెట్లా అనుకుంటున్నారో, దీనిని తన యిష్టంవచ్చినట్లుగా ఇచ్చివేయడానికి అటు పంజాబువాడూకాక ఇటు బెంగాలు వాడూకాని గాంధీగారికి అధికారమున్నదని ప్రజలెట్లా అనుకుంటున్నారో కూడా బోధపడడంలేదు. అయితే సుడెటాన్ జర్మను ప్రచారాన్ని దాని సొంత మరతులమీద ఆమోదించిన ప్రజలు ఇప్పుడిలా అనుకోవడంలో నాకేమీ ఆశ్చర్యం కనిపించడంలేదు.

బెంగాలువిషయానికి వస్తే, అక్కడ ముస్లిం మెజారిటీ శాస్త్ర ఉన్నమాట వాస్తవమే. కాని, విశ్వర్యాలోనూ, సంప్రదాయంలోనూ, సంస్కృతిలోనూ బెంగాలీజాతి విశేషించి హిందూజాతే. బెంగాలు ముస్లిములు హిందువుల పండుగ పర్వాల్లో నిస్సంకోచంగా పాల్గొంటార

అయిదు సంవత్సరాల యుద్ధం



ఇటలీ రంగంలో మిత్రసేనానాయకునితో అమెరికన్ యుద్ధకార్యదర్శి హెన్రీ స్టిమ్సన్

నేటికి సరిగ్గా అయిదు సంవత్సరముల క్రితము బ్రిటన్, ఫ్రాన్సుప్రభుత్వములు, హాలెండుమీద జర్మనీ గావించినదురాక్రమణమును ప్రతిఘటించుటకు, జర్మనీపై యుద్ధమును ప్రకటించినవి. నాటికి రెండు రోజుల క్రితమే నాజీసేనలు పోలెండుపై దండయాత్రను ప్రారంభించినవి. ఈ ఐదు సంవత్సరములలోను యుద్ధగమనమున అనేక కరూర్పులు కలిగినవి. వివిధరంగములందు హస్తిత్వం పూర్తిగ క్రింద్రుమీదైనవి. జర్మనీసేనావాహినుల నడ్డుట దుస్సాధ్యమను భావము పూర్తిగ పోయి, ఇంకెన్ని రోజులలో నాజీసేనల సర్వనాశనము జరుగునని ప్రశ్నింపగల స్థితి యేర్పడినది. తమ మెరుపుయుద్ధపద్ధతులతో ప్రపంచ ప్రజలను దిగ్భ్రాంతులజేసి ఒక్క సంవత్సరములో యూరప్ ఖండమునంతటిని పాదాక్రాంతమొనర్చకలిగిన నాజీని వహములు నేడు ఆత్మరక్షణ మార్గముల అన్వేషణకు గడంగకలసిన విపరీత పరిస్థితులు యేర్పడినవి. అధిక ఆయుధ అంగబలమునుబట్టి సంపాదించిన భూభాగముల విపరీతమగు నష్టములభరించియు రక్షించుకొనజాలకున్నారు. జర్మనీపతనము ఆచిరకాలమునే సంభవింపవచ్చునను నమ్మక ప్రజాబాహుళ్యము నందును ఏర్పడినది. జర్మనీ ఓటమి ఇకతప్పదు!

తూర్పు యూరప్‌లో 1939 సెప్టెంబర్ 1 వ తేదీన ప్రారంభించిన జైత్రయాత్ర 1940 జూన్ 4 వ తేదీన పశ్చిమ యూరప్‌లో ఫ్రాన్సు ఆక్రమణతో పూర్తిఅయినది. ఆ రోజున, యూరపు యుద్ధమున కంపజడిన బ్రిటన్ సైనికదళములు సర్వనాశనమును తప్పించుకొని డన్‌కిర్క్ పట్టణ నావ లెక్కి ఇల్లు చేరుకొనగలిగినవి. నాటితో యూరప్ ఖండమునందు హిట్లర్‌ను ప్రతిఘటింపగల శక్తులు పూర్తిగ అంతరించినవి. తదుపరి ఒకటిన్నర రోజులకు ఫ్రాన్స్ జర్మనీతో రాజీపడి నామమాత్రమగు ఫ్రాన్స్ ప్రభుత్వమును ఏర్పరచుకొని, ఇటలీ ప్రభుత్వ కేంద్రముగ ఏర్పాటుచేసుకొని జర్మనీతో కలసి వ్యవహరించుచుండెను.

హిట్లర్‌కు పూర్తిగ యూరప్ ఆధిపత్యము సంప్రాప్తమైనదేగాని, ఈ సర్వాధిపత్యము నిలువగలదను నమ్మక మతనికే లేకుండెను. మున్నెన్నడును కనివిని యెరుగనంతటి ప్రచండవేగమున దేశము తరువాత దేశమును వశపరచుకొనిన నాజీసేనలకు 1940 జూన్ 4 వ తేదీన, "ఇకముందేమిటి?" యను ప్రశ్న ఉదయించినది. తూర్పున సోవియట్ రష్యా, పశ్చిమమున సామ్రాజ్య బ్రిటన్ కెక్కడెదరక యున్నంతవరకు, యూరప్‌నందు జర్మనీ సామ్రాజ్యము అస్థిరమేనని హిట్లర్ గ్రహించి యుండకపోలేదు. ఈలెంటినీ ఆక్రమించినగాని ప్రపంచాధిపత్యమాయనకు లభింపజాలదు. ముందు ఏ దేశము నాక్రమింపవలయును, ఏ దేశాక్రమణ సుసాధ్యం అను విషయ మాతనికి 1941 వరకును తేలలేదు.

1939 అక్టోబరు 1 వ తేదీనటికి పోలెండ్ యుద్ధము ముగిసినది. అక్టోబరు 4 వ తేదీన పోలెండ్ విభాగము విషయమై రష్యా, జర్మనీదేశముల నుగ్య ఒడంబడిక కుదిరినది. ఇంక కర్తవ్యమును గురించి యాలోచనలోబడెను. పశ్చిమమున ఫ్రాన్స్ బ్రిటన్‌లు సమరసన్నాహముల గావించుచున్నవి. కనుక జర్మనీ తక్షణ కోరికలు నిర్ధారణ కాని హిట్లర్ ఉపేక్షించుటకు వీలులేదు. 1939 సెప్టెంబరు 16 వ తేదీన బ్రిటన్ నుండి ఫ్రాన్సుకు సైనికదళములు బయలుదేరినవి. తూర్పున రష్యా నుండి ప్రమాదము అప్పుడు లేదని గ్రహించి, నాజీసేనలు పశ్చిమదిశకు పురోగమింప ప్రారంభించినవి. 1939 నవంబరు 30 వ తేదీన రష్యా ఫిన్లాండ్‌పై యుద్ధమును ప్రారంభించుటచే తనపరరష్యావల్ల అంతలో ముప్పు నాటిల్లజాల దని హిట్లర్ నిశ్చయించుకొనెను. బ్రిటన్‌పైనే తనదృష్టిని కేంద్రీకరించుకొనెను. బ్రిటన్‌ను లొంగదీయ కలసన్న ప్రబల సామర్థ్యబలమును పూర్తిగ శిథిలమొనర్చవలయునని జర్మనీ సేనాని పుణులందరి యభిప్రాయము. ఇటలీ ప్రాంతములనుండి చరఫరాలు అందకుండ చేయుట బ్రిటన్‌ను లొంగదీయగలదని యూహించియుండెను. కనుకనే 1939 అక్టోబరునుండి ఏప్రిల్ (1940) 9 వ తేదీన డెన్మార్క్ ఆక్రమణవరకు బ్రిటనుపై నౌకా, వైమానిక రంగములందు నిరంతరయుద్ధమును సాగించెను. 1940 మార్చి 10 వ తేదీన రష్యా ఫిన్లాండ్ యుద్ధము ముగిసినది. ఈ యుద్ధమువలన సోవియట్ సైనికబలము సంగ్రామ నిర్వహణశక్తి కొంతవరకు జర్మనులకు అవగతమైనది. తాను పశ్చిమ యూరప్‌పైకి దండయాత్ర సాగించినను, రష్యా వెనుకనుంచి తనపై పడగల స్థితి లేదనియు హిట్లర్ తలంచియుండెను. కనుకనే హిట్లర్ సేనలు క్రమంగా నార్వే, డెన్మార్క్, బెల్జియం, లక్సంబర్గ్‌లపై యుద్ధముసాగించి ఒక్క మాసములో వీటినన్నింటిని ఆక్రమించి మే 17 వ తేదీన ఫ్రాన్స్‌పై యుద్ధమును ప్రారంభించెను. ఒక పక్షము రోజుల యుద్ధము ఫలితముగ ఫ్రాన్స్ ప్రతిఘటనశక్తి నీరసించిపోయెను. యూరప్ గడ్డపై నిలబడి నాజీసేనల నెదిరింపగల యవకాశము బ్రిటన్‌కు పూర్తిగ పోయినది. ఫ్రాన్సుకూడ, బ్రిటన్‌ను వదలి జర్మనీకి దాసోహమన్నది.

ఇంక జర్మనీకి యూరపునందు తీవ్ర ప్రతిఘటన మనునది లేకపోయెను. హాలెండ్ ఆక్రమణానంతరము ఏ పరిస్థితులుండెనో తిరిగి ఫ్రాన్స్ ఆక్రమణానంతరమును అదేస్థితిలో నుండెను. కాని జర్మనీకి ఇటలీ తోడైనది. ఫ్రాన్స్ జర్మనీతో యుద్ధమున తనుల్కొని యుండినసమయము చూచి ఇటలీ జూన్ 10 వ తేదీన ఫ్రాన్స్‌పై దండయాత్ర సాగించెను. ఇటలీ యుద్ధమున దిగుటవలన సైనికముగ బ్రిటన్‌కు కలిగిన విపరీతనష్టమంతగ లేకున్నను, మొత్తము యుద్ధగమనమునుపై ఇటలీ సమరప్రవేశము ప్రధానపరిణామములకు కారణమైనది. ఇటలీ నౌకాబలము జర్మనీకి తోడైనది. మధ్యధరాసముద్రమున బ్రిటన్‌స్థితి క్లిష్టమైనది. ఆఫ్రికాయందు మరొకరంగ మేర్పడినది.

ఈ స్థితిలో జర్మనీ "బ్రిటన్ యుద్ధము" నకు పూనుకొనినది. పెద్దఎత్తు దండయాత్రకు ప్రాతిపదికగ బ్రిటన్‌పై జర్మనీ తీవ్రమగు వైమానిక దాడుల సాగించెను. 1940 జూలై, ఆగస్టు, సెప్టెంబరు, అక్టోబరు మాసములలో జర్మనీ బ్రిటన్ సైనిక బలమును, సైనికశక్తిని శిథిలమొనర్చుటకు నౌకా, వైమానిక రంగములందు తీవ్రముగ యుద్ధము సాగించెను. అక్టోబరు ఆఖరునకు జర్మనీ బ్రిటన్ దుర్భేద్యమని గ్రహించెను. బ్రిటన్ కోస్తాపై సైనికదళముల దింపనేడు ఫ్రాన్సు గడ్డపై మిత్ర సైనికులు గావించుచున్నట్టి సర్వాల సాగించుట దుస్సాధ్యమని క్రీట్ దండయాత్రా ఫలితములవల్ల గ్రహింపకలిగెను. బ్రిటను ఎదురుతిరిగి యూరప్‌పై దండయాత్రను పునః ప్రారంభింపగల స్థితిలో లేదని హిట్లర్ నిర్ణయించుకొనెను. కనుక నిక తూర్పున వున్న జర్మనీ ప్రబల శత్రువగు బోల్షివిక్ రష్యాపై తన దృష్టిని మరల్చెను. అందుకు ప్రాతిపదికగా 1941 ఏప్రిల్ 6 వ తేదీన జర్మను సేనలు యుగస్లావియా, గ్రీస్ దేశములపై నడిపెను. తరువాత 10 రోజులకు యుగస్లావియా సైన్యం లొంగిపోయినది. అయినప్పటికినీ, కొందరు దేశభక్తులు ప్రతిఘటనను సాగించుచునే వుండిరి. యుగస్లావియా సైన్యం లొంగిపోయిన 13 రోజులకు, ఏప్రిల్ 30 వ తేదీన బ్రిటిష్ సైనికదళములు గ్రీసును ఖాళీచేసినవి. తరువాత జర్మన్ పారాట్రూపు దళములు క్రీట్‌పై దిగినవి. జూన్ 1 వ తేదీన క్రీట్‌ద్వీపం జర్మనుల వశమయ్యెను. కాని క్రీట్ ఆక్రమణవలన హిట్లర్ ఒక పాఠమును నేర్చుకొనెను. బ్రిటన్‌లాంటి దీవులపైకిగి యుద్ధమును కొనసాగించవలెనన్న బ్రహ్మాండమగు నౌకాబలము అవసరమని నాజీనాయకులు గుర్తించిరి. జర్మనీకి వస్తుతః నౌకాబలము లేదు. గత శతాబ్దమునే బ్రిటన్ నౌకాబలమును చూచి నాటిజర్మనీప్రభుత్వాధికారు లసూయ చెంది, బ్రిటన్‌కు చెరుగుగా నుండవలెనన్న బ్రిటన్‌కంటెను అధికముగ నౌకాబలమును సముపార్జింపవలెనని విశ్వప్రయత్నముల జేసిరి. ఫలితము గత మహాసంగ్రామమైనదేగాని జర్మనీనౌకాబల మధికము కాలేదు. ఫ్రాన్స్‌లొంగిపోయి ఇటలీ తన పక్షము చేరినను కూడ జర్మనీకి నౌకాదళములు సంక్రమింపలేదు. కనుక బ్రిటన్‌పై దండయాత్ర సాగించుట సుసాధ్యము కాదని జర్మనీ గ్రహించెను.

భూమిమీద యుద్ధము చేయుటలో తమకు సాటి ఎవరునూ లేరనియు ఎంతటిమహత్తర దేశములైనను కొలదివారములలోనే లొంగదీయవచ్చుననియు హిట్లరుబృంద మాశించెను. తత్ఫలితముగ 1941 వ సంవత్సరము జూన్ 22 వ తేదీన సోవియట్ రష్యాపై యుద్ధం ప్రకటించెను. 1,850 మైళ్ల పొడవు రంగమున సమరము ప్రారంభమైనది. హిట్లర్ తలంచినట్లే మొదటిరోజులలో నాజీసేనలకు రష్యన్ రంగమునందద్భుతమగు విజయములు లభించినవి. 1942 ఆఖరు వరకునూ జర్మనీస్థితి ఉచ్చలోనే యుండెను. నాజీమెరుపు యుద్ధము సోవియట్ రష్యా తట్టుకోజాలదని భావింపబడెను. 1942 ఫిబ్రవరి 2 వ తేదీన జర్మన్‌సేనలు మాస్కో (సోవియట్ రష్యా రాజధానీ నగరం)కు 30 మైళ్లలో యుండెను.

1941 మిత్రరాజ్యములకు చాల అననుకూలముగ నుండెను. అన్నిరంగములందును నాజీ పురోగమనము నిర్విఘ్నముగ సాగుచుండెను. ఈ స్థితిలో అమెరికా బ్రిటన్ అండచేరెను. 1941 మార్చిమాసమున అమెరికా అరువు కవులు బిల్లు శాసనమైనది. బ్రిటన్‌కు ఆయుధ ఆహారసామగ్రి సప్లయిలు ప్రవహింప మొదలైనవి. ఆగస్టు 14 తేదీన అట్లాంటిక్ సముద్రములో బ్రిటిష్ ప్రధాని చర్చిల్ - అమెరికా అధ్యక్షులు రూజ్‌వెల్ట్ ప్రభృతులు సమావేశమై అట్లాంటిక్ ప్రణాళికను ప్రకటించిరి. ఇది జరిగిన నాలుగుమాసములకు జపాన్ యుద్ధమున దిగెను. 1941 డిసెంబరు 7 వ తేదీన జపాన్ నౌకాదళములు పెరల్ హార్బర్, మనిల్లా, హాంగ్‌కాంగ్‌లపై దాడి చేసినవి. అమెరికా యుద్ధమున దిగెను. యూరపియను సంగ్రామము ప్రపంచసంగ్రామముగ మారినది. డిసెంబరు 23 వ తేదీన వాషింగ్‌టన్‌లో బ్రిటను అమెరికా యుద్ధ సంఘం సమావేశమైంది.

దూరప్రాచ్యమున, సంఘటనలు త్వరితగతిని జరుగుచువచ్చినవి. ఫిబ్రవరి 15 1942 లో సింగపూర్ జపాన్‌వశమైనది. మార్చి 7 వ తేదీన బ్రిటిష్‌సేనలు రంగూనును ఖాళీచేసినవి. ఏప్రిల్ 6 వ తేదీన ప్రథమంగా ఇండియాపై జపాన్ విమానములు దాడిచేసినవి. అప్పటికి మిత్రరాజ్యములు మొదటి ఉద్ధృతమునుండి కోలుకొని జపాన్‌పై ఎదురుయుద్ధమును ప్రారంభింపకలిగినవి. కోరల్ సముద్రమునందు అమెరికన్ నౌకాదళములు శత్రునౌకాదళముల నెదిర్చి విపరీతమగు నష్టముల కలిగించినవి.

మిత్రరాజ్యములకు పరిస్థితులు అననుకూలముగ పరిణమించుచూ వచ్చినవి. 1942 మే, జూన్ మాసములలో జర్మనీసేనలు, రోమెల్ నాయకత్వమున అద్భుత విజయముల సాధించినవి. ఆఫ్రికా నంతటినీ ఆక్రమించి, ఈజిప్టుపై దుముకుటకు సిద్ధముగ నుండెను. ఎల్ ఎలామీన్‌ను చేరి కైరో, అలెగ్జాండ్రియాలపై దృష్టిని కేంద్రీకరించియున్నాడు రోమెల్. టోబ్రుక్ మిత్రవశమునుండి పోయినది. రష్యాలో నాజీలు సెబాస్టపూల్‌ను ఆక్రమించి, అతివడిగా స్టాలిన్‌గ్రాడు వరకూ పురోగమించి కాకసస్‌పై తమదృష్టిని కేంద్రీకరించి యుండిరి. జపానుసేనలు, ఫిలిప్పీన్సు మలయా, సింగపూర్, బర్మా, నెదర్లాండ్ దీవుల నాక్రమించి ఆస్ట్రేలియాపై దండెత్తుటకు తయారుగనుండిరి. న్యూగినీలో జపాన్ సేనలు దిగినవి. సోలమన్ దీవుల నాక్రమించి డార్విన్ రేవుపై విపరీతమగు విమానదాడుల సాగించుచుండిరి.

ఈ స్థితిలోవిజయలక్ష్మిజర్మనీ, జపాన్ పక్షముల వదలినట్లు కన్పించును. ఈజిప్టులోని రోమెల్ సేనలు కైరో, అలెగ్జాండ్రియాల నాక్రమింపలేదు. జర్మన్‌లు స్టాలిన్‌గ్రాడ్‌ను స్వాధీనం చేసుకోలేదు. జపాన్ సేనలు ఆస్ట్రేలియాగడ్డపై అడుగిడలేదు.

ఆగస్టు 19 వ తేదీన మిత్రసేనలు ఫ్రెంచికోస్తాపై డిపివద్ద, కమాండోదాడి జరిపిరి. అక్టోబరు 23 వ తేదీన ఎల్ ఎలామీన్ వద్ద మాంట్గోమరీసేనలు ఎదురు దండయాత్రను ప్రారంభించినవి. నవంబరు 8 వ తేదీన మిత్రసేనలు ఉత్తరాఫ్రికాలో దిగినవి.

1943 చర్చిల్-రూజువెల్ట్ ప్రభృతుల కాసబ్లాంకా సమావేశముతో ప్రారంభమైనది. ఫిబ్రవరి 2 వ తేదీన స్టాలిన్‌గ్రాడ్ వద్ద జర్మనుసేనలు లొంగిపోయినవి. అప్పటినుండియు, జర్మనీకి అన్ని రంగములందును అపజయములు ప్రారంభమైనవి. మే 12 వ తేదీన ఉత్తరాఫ్రికాలో శత్రుప్రతిఘటన అంతమొందినది.

1943 వేసవిలో రష్యా రంగమునందు జర్మనులు ప్రారంభించిన దండయాత్ర ఫలించలేదు. పైగా రష్యన్‌సేనలు ప్రారంభించిన ఎదురుదాడి ఫలితముగ సోవియట్ సేనలు రుమేనియా పోలెండ్ సరిహద్దుల వరకు నాజీసేనల నెట్టుకు వచ్చినవి. జూన్ 11 న మధ్యధరాలో మిత్రసేనలు పాంటిలేరియాను ఆక్రమించినవి. ఆ తరువాత ఒకనెలకు మిత్రసేనలు సిసిలీపై దిగినవి. జూలై 10 న మిత్రసేనలు సిసిలీలో దిగడమూ, జూలై 25 న ఇటలీలో ముస్సోలినీ ప్రభుత్వం పతనమందటమూ జరిగినవి. ఆగస్టు 17 కు సిసిలీలో ప్రతిఘటన ముగిసింది. సెప్టెంబరు 3 వ తేదీన యూరప్ యుద్ధం ప్రారంభమైన నాలుగుసంవత్సరాలకు, బ్రిటన్, కెనడాసేనలు ఇటలీపై దిగినవి. సెప్టెంబరు 8 వ తేదీన ఇటలీ లొంగిపోయినది. ఇటలీ నౌకాదళం మిత్రవశం చేసుకుడినది. మరునాడు అమెరికా, బ్రిటను సేనలు సాలెర్నో (ఇటలీ)రద్ద దిగినవి. జర్మనీ ప్రతిఘటన నానాటికి తగ్గుతూ వచ్చినది. అక్టోబరు 13 వ తేదీన ఇటలీ జర్మనీపై యుద్ధం ప్రకటించినది.

అక్టోబరు 19 నుండి నెలాఖరువరకూ, మాస్కోలో 4 రాజ్యాల ప్రతినిధుల సభ జరిగింది. అంతర్జాతీయ వ్యవహారములందు సహకారముగూర్చి ఒక అంగీకారము కుదిరినది.

నవంబరు 21 తే పసిఫిక్‌లో అమెరికా సేనలు గిల్బర్ట్ దీవులపై దండయాత్ర సాగించినవి. తర్వాత 2 రోజులకు కైరోలో చర్చిల్, రూజువెల్టు, చాంగ్‌కైషేక్ ప్రభృతులు సమావేశమై జపాన్‌పై యుద్ధ నిర్వహణముగురించి చర్చించిరి. ఆ సెల 28 తేదీన టెహరాన్‌లో రూజువెల్ట్, చర్చిల్, స్టాలిన్ ప్రభృతులు సమావేశమై యూరప్ యుద్ధమును పరిశీలించి జర్మనీపై తుది దాడికి ఏర్పాటుల గావించిరి.

డిసెంబరు 15 వ తేదీన అమెరికా సేనలు న్యూ బ్రిటన్‌పై దండయాత్ర సాగించినవి. పసిఫిక్‌లో యుద్ధము తీవ్రతర మగుచుండెను.

డిసెంబరు 24 వ తేదీన యూరప్ విమోచన సేనల నాయకుల నియామకము జరిగినది. జనరల్ ఐసెన్‌హోవర్ సర్వసేనానిగ నియమింపబడెను.

వైనికముగ 1943 మిత్రరాజ్యములకు రిసోర్సులగ నుండెను. మిత్రరాజ్యము లెక్కడను తమ సైనికబలముల కేంద్రీకరించి యుద్ధమును కొనసాగింప జాలకుండెను. యుద్ధఫలితమును నిర్ణయింపగల రంగము రష్యాకు నిరీక్షించుచుండిరి.

1944 జనవరి 23 వ తేదీన మిత్రసేనలు ఇటలీ ప్రధానసగరమగు రోమ్‌కు దక్షిణమున దిగెను. మిత్రమండలి పంచమసేన ఆంజియోవద్ద రోమ్‌కు 19 మైళ్లలో స్థావరమేర్పరచుకొనెను. ఈ సరికి తూర్పురంగమున రష్యాసేనలు యుద్ధానికి పూర్వపు పోలిష్ సరిహద్దును చేరినవి.

ప్రాచ్యరంగమున జపాన్ అరకాన్ నుండి విరమించుకొనెను. మార్చి 1 వ తేదీన మిత్రసేనలు అడ్మిరాలిటీ దీవులపై దిగెను. జపాన్ బర్మా-ఇండియా సరిహద్దు వద్ద దాడి ప్రారంభించెను. కాని ఫలితమునంత తృప్తికరముగ లేకుండెను. గత మాసములో జపాను సేనలను పూర్తిగ భారత సరిహద్దులనుండి తరిమివేసి బ్రిటిషుసేనలు బర్మాలోనికి పురోగమనమును ప్రారంభించినవి.

యూరప్ అంతనూ పరిస్థితులు అతివేగముగ మార్పుచెందుచువచ్చినవి. మార్చి 21 వ తేదీన జర్మన్‌సేనలు హంగరీని ఆక్రమించినవి. ఏప్రిల్ 3 వ తేదీన రుమేనియాలో సోవియట్ సేనలు ప్రవేశించినవి. తరువాత ఒకవారంరోజులకు రష్యన్‌సేనల్లు సముద్ర రేవు పట్టణమగు ఒడిస్సా సోవియట్ వశమైనది. తరువాత ఒకమాసమునకు మే 9 న, సెబాస్టపూల్‌ను రష్యనులు ఆక్రమించిరి. మే 12 న ఇటలీలోని మిత్రసేనలు విజృంభించినవి. మే 18 కి కాస్సినో మిత్రవశమైనది. మే 26 న జర్మన్‌లు బల్గేరియాపై దండయాత్ర చేసిరి. జూను 4 న రోమ్ మిత్రవశమైనది. తరువాత రెండు రోజులకు రెండవరంగం ప్రారంభమైనది. ఫ్రాన్సు కోస్తాలో మిత్రసేనలు దిగి రెండు మాసములు కావచ్చినది. ఈ రెండు మాసములలో యూరపు యుద్ధ స్వరూపమే పూర్తిగా మారిపోయినది. రెండవరంగం ప్రారంభమైన మరునాడు జపాను కొహిమా రక్షణనుండి ఉపసంహరించుకొనెను. జులై 20 సరికి జపాను ఇంఫాలునుండియె నిష్క్రమించెను. ఆగస్టు 3 వ తేదీన మిత్రసేనలు బర్మాలో మిట్కినాను ఆక్రమించినవి. ఈ రంగమున మిత్రమండలికి కీడు ప్రధాన విజయము.

గతనెల 15 వ తేదీన మిత్రసేనలు పెద్ద యెత్తున దక్షిణఫ్రాన్స్ కోస్తాలో దిగినవి. నేటి వార్తలవల్ల ఈ సైనికదళములు దక్షిణ ఫ్రాన్స్‌నంతను పూర్తిగ ఆక్రమించి ఇటలీ సరిహద్దును చేరుకొనినవని తెలియుచున్నది. ఉత్తర ఫ్రాన్స్‌నైపు పురోగమించుచున్న మిత్రసేనలు బెల్జియం సరిహద్దును సమీపించుచున్నవి. డిపి తిరిగి మిత్రవశమైనది. లీహ్రేపై దండయాత్ర సాగుచున్నది. గతవారము పారిస్ మిత్రవశమైనది. పారిస్‌కు పశ్చిమముగ పురోగమించుచున్న మిత్రసేనలు స్విట్జర్లాండ్ సరిహద్దును చేరినవి.

తూర్పురంగమున పరిస్థితులు జర్మనులకు మరీ ప్రమాదకరముగ నున్నవి. గత 24 వ తేదీన రుమేనియా మిత్రరాజ్యముల సంధిమతుల నంగీకరించి జర్మనీపై యుద్ధమును ప్రకటించెను. సోవియట్ సేనలు బుకారెస్టును ప్రవేశించినవి. ఏకుణమైనను, బల్గేరియా, హంగరీ, గ్రీస్ దేశములు యుద్ధమునుండి విరమించుకొనవచ్చును. జర్మనీకి నాలుగుప్రక్కల మిత్రసేనలు కమ్ముకు వచ్చుచున్నవి. ఈస్థితిలో నార్వేప్రాంతమున మిత్రసేనలు మరొకరంగమును ప్రారంభించుటలో ఆశ్చర్యముండదు.

మదరాసు రేడియో 3-9-44

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7-30 స్వాగతం. 8-0 టి. రామానుజ అయ్యంగారు. 8-15 ఇంగ్లీషులో వార్తలు. 8-30 కాకుమాను పుష్పవతి. 9-0 "మహాత్మా విదుర" 1-0 కాకుమాను పుష్పవతి. 1-30 ఇంగ్లీషులో వార్తలు. 1-40 సినీమాపాటలు. 2-10 ఎ. రామమూర్తి అయ్యరు. 2-30 కాయ్యసంగీతం. 4-30 పిల్లలకు (తెలుగు) 5-0 టీపైము సంగీతం. 5-30 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్. 6-15 చాచా. 6-30 ఇంగ్లీషులోవార్తలు. 7-0 ఐదేళ్ల విజయయాత్ర (తెలుగు) 7-30 చిత్తూరు సుబ్రహ్మణ్యశాస్త్రి. 7-45 స్రోతల పరిచయం. 8-0 కె. గోపాలస్వామిచెట్టి. 8-30 యూనివర్సిటీలకు. 8-45 ఆర్. ఎస్. గోపాలకృష్ణన్. 9-20 ఇంగ్లీషులో వార్తలు. 9-30 వి. వి. సి. వార్తలు.

మదరాసు 2. (60-98 మీటర్లు) ఉ॥ 7-40 తెలుగులో వార్తలు. 7-50 ప్రభాతగీతాలు. 7-5 తెలుగులో వార్తలు. 7-25 తెలుగులో వార్తలు. 9-30 హెచ్. రామచంద్రశాస్త్రి.

ఫ్రాన్స్ ఆక్రమణ కార్యక్రమమును జయప్రదంగా నిర్వహించిన జనరల్ ఐ. సిస్. హోవర్, ఫీల్డ్‌మార్షల్ మాంట్గమరీ.

(మా అంతర్జాతీయ ప్రత్యేక విలేఖరి)

జార్జి దూర్వల్ - ఐసెన్‌హోవర్

ఫ్రాన్స్ దండయాత్రను గురించి మిత్రసేనానుం డాలోచన

ఇ. వి. ఆర్. నాయకరు పదచ్యుతి

మదరాసు జస్టిసుపార్టీ తీర్మానం

మదరాసు, సెప్టెంబరు 2: ద. ఇ. లిబరలు ఫెడరేషను (జస్టిసుపార్టీ) మదరాసు శాఖ కార్యవర్గం నిన్న 43 జనరలు పేటర్సు రోడులో ఆర్. మదనగోపాల్ నాయుడుగారి అధ్యక్షతను సమావేశమయి, నేలంలో ఆహ్వాన సంఘాధ్యక్షుడు, కార్యదర్శి చర్యను సమర్థించుచు, అచట సభాధ్యక్షత వహించిన ఇ. వి. రామస్వామినాయకరుగారు నాస్తిక మతవాదమును బలపరచుచు, ద్రవిడకజగం అనుపేరన క్రొత్తపార్టీ స్థాపించినందున వారు జస్టిసుపార్టీ నాయకులు కారనియు, నేటి సభా తీర్మానాలకు పార్టీసభ్యులు బద్ధులు కానవసరం లేదనియు, జస్టిసు నాయకులు తిరుగ సమావేశమయి పేరొక మహాసభ జరుపాలనియు, కోరుచు తీర్మానించబడెను.

చరకాశ్రమ - ప్రకటన

స్వర్ణవంగం, షడ్గుణం, త్రివంగం, మహాతరుణార్కం, గంధకభస్మం. సిరోపలాదిచూర్ణం వగైరా కొన్ని ఔషధముల ధరలు 1-9-44 తేదీ నుంచి పెంచియున్నాము: మాపద్ద సమస్త ఆయుర్వేద ఔషధములు సరసమైన ధరలకు దొరకును.

చరకాశ్రమం

92, పట్నంబజారు, గుంటూరు.

ఏజంట్లు:
నిడిందవాడు: పి. రామకృష్ణయ్యగారు, నాలబజారు.
పార్వతీపురం (వి.జిల్లా): డా॥ వి. వి. దయనులుగారు.
వరంగల్: సుధాను మెడికల్‌స్టోర్సు, రామన్నపేట.
బంగోలు: యూనియన్ మెడికల్‌స్టోర్సు.
పెదనందిపాడు: విజయ మెడికల్‌స్టోర్సు.
గొల్లపాడు: శ్రీరామ కోటేశ్వర మెడికల్ స్టోర్సు.

న్యూయార్కు స్టాక్ మార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 1:
న్యూయార్కు పర్తి: అక్టోబరు 21-52/ 21.52: డిసెంబరు 21.30/ 21.30 జనవరి 21.19/ 21.19 మార్చి 21.06/ 21.08 మే 20.80 20.83 జూలై 20.39/ 20.39
మిడ్లింగ్ బోజరు 22.12
అక్టోబరు (గరిష్టధర) 21.63
(కనిష్టధర) 21.51

పశువైద్య తరగతులు ట్రెయినింగు

గ్రామాలలోని రైతులంతా మేల్కొనాలి. పశువైద్యము నేర్చుకొనదలచినవారు అక్టోబరు 1-వ తేదీ నుంచి 30-వ తేదీ వరకు మా పశువైద్య కళాశాలలో ప్రాథమిక పశుచికిత్స ట్రెయినింగు నిచ్చుదుము గాన దరఖాస్తులు పంపుకొనవలెను. ప్రతి దరఖాస్తు రు॥ 5 లతో పంపుకొనవలెను. నూతన పశుచికిత్సలలో సలహాలలో నేర్పబడును. పరిశోధనకొరకు రెండురోజులు అరణ్యములకు పోవనిశ్చయించితిమి. కావలసిన నియమావళి పంపబడును. మా ఫార్మసీమందులు తెప్పించుకొనండి.

అభినవసహదేవ శ్రీరాములుచౌదరి
ప్రిన్సిపాల్ - తెనాలి - గుంటూరుజిల్లా.

క్రొత్త రకాలు! క్రొత్త పోడి!!
సరకు బంగారు - కావలసినప్పుడు పొడు చేసుకోవచ్చును.

ఉంగరములు



ఇవి బంగారు గిల్టుపేపరివి కావు. లోపల లోహపు కడ్డీమీద బంగారు రేకు తొడుగబడి యుంది. కొద్ది ఖరీదుకే ఎక్కువ గౌరవము.



మా ఖాతాదారులందరు మా జి.డి. యన్. గోల్డన్ మెటల్ నగలు కొన్ని సంవత్సరాలయిన రసాయన పన్నె తన్నిన్నప్పటి, అట్లు లేకుండా చేయబలసిన దని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవితాల స్వారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టితున్నాము.



ఉంగరము 1-కి కూ. 10-0-0.
ఐ. పి. బాక్సు కూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో., 280, వాల్‌టాక్సురోడ్, పి. టి. మద్రాసు,
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు. గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.

రిక్రూటుమెంటు

మద్రాసు, అసిస్టెంటు టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసరు. దిగువవాటితో రెక్రూటుమెంటుకు అభ్యర్థులను సందర్శించి సెలెక్టుచేసికొనుటకు దిగువపట్టణములలో పర్యటనము చేసెదరు.

1. రాయల్ ఇండియన్ నేవీ. 2. ఇండియన్ ఆర్మీ.
3. ఇండియన్ ఎయిర్‌ఫోర్సు.

ప్రవేశించినతోడనే మంచి జీతంతోపాటు భోజనము, దుస్తులు, నివాసవసతి ఉచితముగా యివ్వబడును.

అభ్యర్థులు తమ విద్యా తదితర యోగ్యతాపత్రములతో హాజరుకావలెను.

పట్టణాలు.	సందర్శించు స్థలము.	తేదీలు.
చిత్తూరు	P. W. D. ఇన్‌స్పెక్షన్ బంగాళా	సెప్టెంబరు 6 (మధ్యాహ్నం) 7, 8, 9.
మదనపల్లి	డిటో	10, 11, 12, 13 సెప్టెంబరు.
చంద్రగిరి	డిటో	14, 15, 16, 17 ,,

★ స్టార్ ★

అఖరు 10-వ వారము! 1-9-44 తేది శుక్రవారంనుండి
న్యూ థియేటర్సు సంగీతమయ చిత్రము

* వాపస్ *

భారతీదేవి, అసిత్‌బరన్, నవాబ్
నటించిన మహోజ్వల చిత్రము.
దేశమంతట పొగడ్తగన్న చిత్రరాజము

8-9-44 శుక్రవారం గొప్ప విడుదల
దేవికారాణి - జైరాజ్ నటించిన
బాంబేటాకీస్ వారి

హమారి-బాత్

మృదుమధురమైన సంగీతము. కడుపుబ్బ నవ్వుపుట్టించు హాస్యము.
మంచి పట్టుగల కథా ఘట్టములు.

HUMAR'S
HERTONE
REGD
HERBAL HAIR TONIC
COOL & REFRESHES
KUMAR INDUSTRIES
BEZWADA

కుమార్స్ హెర్‌టోన్

(రిజిస్టర్డు)
వనమూలికల తలనూనె. సుకుమారమైన సువాసనతో నొప్పారునది. శిరస్సును చల్లబఱచి హాయి కలుగజేయును. శిరోజములను నల్లగా, నిడివిగా, దట్టముగా పెంచును.

కుమార్ ఇండస్ట్రీస్,
గాంధీనగరం, :: బెజవాడ,
ఏజంట్లు: ఆర్. యస్. రాజన్,
43, బందరువీధి, మద్రాసు.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయం

చింతలూరు. ఆలమూరు పోస్టు తూ॥గోదావరి
శాస్త్రీయమైన ఆయుర్వేదఔషధములు లభించును.

ఆంధ్రదేశమందు గల ముఖ్యపట్టణములలో 34 బ్రాంచీలు గలవు.

చక్రవర్తియై 1707 వరకూ పరిపాలించాడు. ఔరంగజేబు దక్షిణహిందూదేశాన్ని జయించిన సందర్భంలో నెందట అహమ్మదు నగరం గోలకొండ నవాబులమంత్రినాయకుడు స్వతంత్రప్రభువైన మిర్‌జుమ్లా అనే పారశీక దేశీయుడొకడు అతనికి స్నేహితుడైనాడు. ఈ మిర్‌జుమ్లా ఆస్థానంలోనే మొగలాయి చక్రవర్తి దక్షిణ దిగ్విజయయాత్రను తలపెట్టి కృతకృత్యుడైనాడు. మిర్‌జుమ్లా ఔరంగజేబు చక్రవర్తికి సమ్మతబంధువై సేనాధిపతియై రాజప్రతినిధియై చరిత్రప్రసిద్ధుడైనాడు. అహమ్మదునగరం నవాబుగారి దగ్గరనున్న కోహినూరు వజ్రం మన మిర్‌జుమ్లా స్వాధీనంలోకి వచ్చింది. దాని నతడు డిప్పుడు తన యేలికయైన ఔరంగజేబు చక్రవర్తికి నజరుగా సమర్పించాడు. ఇలాగ ఒకవంద సంవత్సరాలు దాటినతరువాత ఈనవ్యరత్నము మళ్లీ హుమయూను వంశీకుడైన మొగలుచక్రవర్తి వశమైంది.

నాదిర్షా దండయాత్ర

1707లో ఔరంగజేబుచక్రవర్తి చనిపోయేనాటికి మొగలాయి సామ్రాజ్యము మహోన్నతస్థితిలో నున్నది. యావద్భారతదేశము మొగలాయిసామ్రాజ్యంలో చేరివున్నది. ఖజానాలో నున్న ధన కనకవస్తువాహనాల విలువ ఇంతింత అని చెప్పడానికి వీలులేదు. కోహినూరుతోపాటు అనేక అమూల్య రత్నాలున్నవి. సాజహానుచేయించిన అమూల్యమైన నెమలిసింహాసనంతోపాటు ఇంకా తొమ్మిది విలువైన సింహాసనాలున్నవి.

ఔరంగజేబు చక్రవర్తి తదనంతరం ఢిల్లీ సింహాసనం? ఆధిష్ఠించిన చక్రవర్తులు సుఖలోలులై తమ తాతముత్తాతలుచేర్చిపెట్టిన ధనాన్ని విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం ప్రారంభించారు. ఎంత సొమ్ముఖర్చుపెట్టినా ఆదాన సంతర్పణములు తరగడంలేదు. చక్రవర్తులు బలహీనులైనందువల్ల సామ్రాజ్యం కూడా బలహీనమైపోయింది. ఈభాగ్యభోగ్యాలను చేకూర్చుకుంటుకోవాలని చుట్టుపట్టునున్న రాజులకు దురాశకలిగింది. 1736 లో పారశీకదేశానికి రాజైన నాదిర్షా ఏడో ఒక సెప్టెంబరు 1739 లో భారతదేశం మీదికి దండెత్తివచ్చాడు. అప్పుడు జరిగిన యుద్ధంలో సామ్రాజ్యసైన్యాలు చెల్లాచెదరైనవి. అతడు సరాసరి ఢిల్లీకోటలో చొరబడి అక్కడనున్న ధన కనకవస్తువాహనాలనన్నింటినీ తన వశంచేసుకున్నాడు. తొమ్మిదిగంటలు అతని సైనికులు ఢిల్లీనగరంమీదపడి దోచుకున్నారు. అతడు ఢిల్లీలో 58 రోజులు మకాము వేసి ప్రజలందరినీ నిర్బంధించి అమితమైన సొమ్మును లాగుకొన్నాడు. ఢిల్లీచక్రవర్తిని నిర్బంధించి కొంత రాజ్యభాగమును లాక్కున్నాడు. నాదిర్షాదోచుకొనిపోయిన ధన కనక వస్తువాహనాలవిలువ ఇంతింత అని చెప్పడానికి వీలులేదు. దీనినిగురించి అనేకులు అనేకవిధాలుగా అంచనాలు వేసినారు. ఇది 70 కోట్ల నగదరసులు వుంటుందని ప్రేజ 5 అనే ఆతడు వ్రాశాడు. ఇందులో కేవలము నగలే 25 కోట్ల విలువగలవి. నవరత్నాలతో నిర్మించిన బంగారు నెమలి సింహాసనము ఇంకా తొమ్మిదిసింహాసనాలు వెండిబంగారులతోను నవరత్నాలతోను అలంకరించిన ఆయుధాలు. ఇతరవస్తువులు కలిపి తొమ్మిదికోట్లఖరీదు గలవట. నాదిర్షా 60 లక్షల వెండినాణెములు అనేకవేలబంగారునాణెములు, కోటివిలువగల బంగారు సామానులు 50 కోట్ల విలువగల నగలు పట్టుకునిపోయినట్లు ఆనాటి కొలువులో పదేరుగా కరిన ఒకభారతీయుడి కిందియుద్యోగిగైన ఆనందరాము వ్రాసినాడు. నాదిర్షా 80కోటితొంభైలక్షల నగదరసుల ఖరీదుగల నాణెములను పట్టుకునిపోయినట్లు నాదిర్షా యొక్క సంచరిత్రకారుడిలెక్క. అతడు తప్పించుకొనిపోయిన రొక్కమునస్తువులు కలిపి 11 కోట్ల 90 లక్షల ఖరీదు వుంటుందని స్కాట్లాండుదేశపు గ్రంథకర్త యొకడు వ్రాసినాడు. మొగలుచక్రవర్తులు మూడు వందలసంవత్సరాలనుంచి కూడబెట్టిన సంపదంతా అతడు పట్టుకునిపోయినాడు.

కోహినూరువజ్రం నాదిర్షాచేతులలోనుంచి మళ్లీ ప్రయాణం సాగించింది. క్రీ. శ. 1818 నాటికది లాహోరునగరంలో శిక్కులరాజైన రంజీతసింగు మహారాజుదగ్గరికి చేరింది. అప్పటికి భారతదేశంలో చాలాభాగం ఇంగ్లీషువర్తకసంఘంవారి వశమైంది. స్వతంత్రరాజు అనతగినవాడు రంజీతసింహమహారాజొక్కడే. కాశ్మీరఖండమున్నూ లాహోరునగరమున్నూ ఆయన రాజ్యభాగాలు. అతడు చాలా సమర్థుడు. బలవంతుడు. అందువల్ల ఇంగ్లీషువారతనిని కదల్చలేకపోయారు.

రంజీతసింగుమహారాజు 1839 లో చనిపోయాడు. అతనితరువాత రాజ్యానికి వచ్చినవారంతా సమర్థులుకారు. సిక్కులరాజ్యాన్ని కాజెయ్యడానికి ఇంగ్లీషువర్తకసంఘపువారు సామదానభేద దండోపాయాలు ప్రయోగించారు. గవర్నరు జనరలైన డల్‌హౌసీరాజ్యతంత్రము ఫలించింది. సిక్కుమహారాజు 1848 లో ఇంగ్లీషువారికిలోబడి తనదగ్గరనున్న కోహినూరువజ్రాన్ని ఇంగ్లీషురాణియైన విక్టోరియాకు సమర్పించడానికి అంగీకరించి దానిని గవర్నరు జనరలు వశంచేశాడు. పంజాబులో ప్రతియంగుళమున్నూ బ్రిటిషుపరగణాగా ప్రకటించబడింది. ఇలాగ మొగలుసామ్రాజ్యదివ్యరత్నాన్ని ఇంగ్లీషురాజమకుటానికి సమర్పించగలిగినందుకు తాను గర్వపడుతున్నాని డల్‌హౌసీప్రభువు 1849 సం॥ మార్చి 30 వ తేదీన ఒక ఉత్తరంలో వ్రాశాడు. (చూడు బ్రిటిషు ఇండియాచరిత్ర దిగవల్లి శివరావు. పుట 211)

ఈ కోహినూరువజ్రం కొయ్యక పూర్వం 900 క్యారట్లుతూకం వుండేదనిన్ని తెలివితక్కువగా కోసినందువల్ల దాని తూనిక చాలా తగ్గిపోయిందనిన్ని చరిత్రకారులు వ్రాశారు. అది ఇంగ్లీషువర్తకసంఘపువారిచేతికి వచ్చేటప్పటికి 186 1/16 క్యారట్లుమాత్రం వున్నది. దానిని లండనులో కోసి సానపట్టించడంలో జరిగిన పొరపాటువల్ల అది 106 1/16 క్యారట్లుకు తగ్గిపోయింది. (సశేషం)

బహిష్టు ఏకారణముచేతనైనా నలే 4, 5 మానములుగా నిలిచిపోయినచో "ఋతుచక్రవర్తిని" వారిన తప్పక 24 గం॥లోగనము కన్పించును. వెదుపుచేయుడు. ఖరీదు రు 2/8. నంతాన విరోధమునకు "పర్వతి" శ్రేష్ఠతమము రు. 3-0-0, తాత్కాలికము రు. 1-8-0 తపాలాఖర్చులు వేరే.
Kaviraj R. CHAKRAVORTHY,
Bhoanipore, Calcutta.
Stockists:-Appah & Co., Esplanade, Madras.

మ న వి

కొగిలము వగయిరాలకునూ, కొన్ని వస్తువులకునూ ధరలు విపరీతముగా పెరిగిపోవుటచే మార్గంధములకునూ, కొన్ని మందులకునూ 1-8-44 తేదీ నుండియు ధరలను అధికము చేయవలసివచ్చినదని సవినయముగ మనవి చేయుచున్నారము.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry.)

మీరైతే ఇలా జరగనిస్తారు!

అనవసరంగా ఏదైనా కొన్నప్పుడల్లా జరిగేదిమాత్రం ఇదే. చాలా వస్తువుల ఖరీదులు అపరిమితంగాను అసామాన్యంగాను అధికంగా ఉన్నవి. మీకు నిజంగా అత్యవసరం కాని వస్తువులు కొన్నప్పుడల్లా మీరు డబ్బు పోగొట్టుకున్నవారవుతున్నారు. వివేకంతో ప్రవర్తించండి. తప్పని సరియైతేనేగాని కొనకండి. ఈ యుద్ధకాలపు ధరలిచ్చి కొంటే డబ్బు దండుగేకాని కిట్టు బాటు కాదు. ఆభరణాలుగాని భూములుగాని ఇళ్ళుగాని తయారైన వస్తువులుగాని ఏవికొన్నా మీకు ధనం నష్టమే అవుతుంది. వీటి ధరలు నిలకడగలవి కావాలవు. పొరపాటు పడకండి. ఇప్పుడు ధరలు తగ్గుదలలో ఉన్నవిగాని హెచ్చుదలలో లేవు.

ఈ క్రింది వాటిలో మీరు డబ్బు పెట్టితే అది భద్రంగాను లాభకరంగాను ఉంటుంది.

★ ఇన్సూరెన్సు (భీమా).
★ సహకారసంఘాలు,
★ సేవింగ్సుబ్యాంకు,
★ తపాలాఫీసు సేవింగ్సుబ్యాంకు,
★ ప్రభుత్వబాండులు,
★ పోస్టు సేవింగ్సు సర్టిఫికెట్లన్ను,

భద్రమైన పెట్టుబడి మీద నష్టపడ్డ మొదలైన లాభాలం లభ్యమైతే రావచ్చును. కాని, అసలు డబ్బు సురక్షితంగా ఉంటుంది — యుద్ధకాలంలో ముఖ్యంగా కావలసినది ఈసంగతే

వీలైనంత ఎక్కువగా కూడిక చెయ్యండి. మిగిల్చినదంతా పెట్టుబడి పెట్టండి

దేశీయ యుద్ధరంగంవారు దేశీయులకు చేసే విజ్ఞప్తి.

AAA 1112 TG.

కథలుగాథలు

2 వ వేజీ కరువాయి

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

సెప్టెంబరు 3 వ తే.॥ 9. వ తే. వరకు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారనగును గాన పరమప్రమాణములుగ నెంచరాదు.]

గ్రహస్థితి

రవి, బుధ, గురువులు (సింహం), కుజ శుక్రులు (కన్య) శని (మీనం), చంద్రుడు (కుంభ, మీన, మేష, వృషభాల్లో) 3 బుధ చంద్ర. 4 శుక్రచంద్ర, కుజచంద్ర (అభిజిత్తు) 7 రవి బుధ (ఏకాంశస్థితి). 9 గురు చంద్ర, బుధ చంద్ర, రవిచంద్ర (కేంద్రస్థితి).

ధరలు

పట్టు వస్త్రాలు (జారిల్లా) నూలు, వస్త్రాలు

పట్టు నిలవియుండును. ప్రత్తి స్థిరత్వ లేమన్ అంత ప్రోత్సాహకరము కాదు. నూలువస్త్రాలు యథాతథంగా యుండును.

వెండి – బంగారాలు

చలామణి వారాంతమున తగ్గ వీలున్నది.

వాటాలు

చలామణి అస్థిరముగా యుండును.

ధాన్యములు – ఆహారవస్తువులు

పొట్టుధాన్యములు నిలవియుండును. నూనె పప్పులు (పెరుశనగ మొ.) వారాంతమున అమ్ముట లాభకరము. మసాలావస్తువులు నిలవియుండును. నెయ్యి, బెల్లము మొ॥ కొంతతగ్గును.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో 3,6,7 తేదీల్లో తప్ప ముఖ్య కార్యక్రమం అనుకున్నట్లు సాగదు. వృత్తివ్యాపార ఉద్యోగవారికి యథాతథంగా యుంటవి. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది. ప్రయాణం వీలయినంతవరకు మానుకోవడం మేలు. బుణదాతలు అసమయంలో ఒత్తిడి కలిగించడంవల్ల కొంత మనోజుగుప్పకు కారణం కావచ్చు పరోపకారం శుభప్రస్తావనలూ జరుగుతవి. 3 శుభవార్త. 7 బిందు భోజనం.

వృషభం (కృత్తిక 2, 3, 4 పాదాలు రోహిణి) (మృగశిర 2 పాదాలు)

